



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సాంకేతిక కారణాల పేరుతో పింఛన్ మంజూరు చెయ్యకపోవడంతో, కడుపు నింపుకునే దారి లేక ఆకలితో శ్రీకాకుళం జిల్లా పెదపద్మాపురంలో సవర బారి అనే వృద్ధుడు మృతి చెందడం శోచనీయం

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# జగనాసుర రక్తచరిత్ర

**వివేకా హత్యకేసులో సంచలన సంఘటనలు - అన్నివేళ్లూ ప్యాలెస్ వైపే**


జగనాసుర రక్తచరిత్ర పేరుతో తెలుగుదేశం పార్టీ శుక్రవారం ఒక పుస్తకాన్ని విడుదల చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్యజరిగిన తీరు, ఆ హత్యలో ప్రముఖుల ప్రమేయం వివరించటంతో పాటు, పలు సందేహాలను ఆ పుస్తకంలో లేవనెత్తారు. టిడిపి కేంద్రకార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడు ఆ పుస్తకాన్ని విడుదల చేశారు. అనంతరం ఆ పుస్తకంలో పేర్కొన్న అంశాలను అచ్చెన్నాయుడుతో పాటు పలువురు పొలిట్ బ్యూరో సభ్యులు మీడియాకు ఈ క్రింది విధంగా వివరించారు.

**వివేకాను అతి క్రూరంగా హత్య చేసిన తీరు**

గుండెకు స్టంట్స్ వేయించుకొని చికిత్స పొందుతున్న 70 ఏళ్లు పైబడిన పెద్ద మనిషి వివేకానందరెడ్డిని 2019 మార్చి 15 రాత్రి 1 గం. నుండి 3 గం.ల మధ్య కిరాతకంగా హత్య చేశారు. వివేకా గృహంలోకి ప్రవేశించిన నరహంతకులు ఆయన ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతోపాటు ఛాతీ మీద 7 సార్లు కొట్టారు. ఆ తరువాత గొడ్డలివేటు వేశారు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న వివేకాతో బలవంతంగా "తన డ్రైవర్ ప్రసాద్ చంపబోయాడు, అతన్ని వదిలిపెట్ట వద్దంటూ" ఉత్తరం రాయించి సంతకం పెట్టించారు. ఆ తరువాత బెడ్‌రూమ్ నుండి బాత్‌రూమ్‌కు లాక్కెళ్లి కిరాతకంగా హతమార్చారు.

**అనుమానానికి ఆస్కారం ఇస్తున్న సంఘటనలు**

గొడ్డలి వేటును గుండెపోటుగా విజయసాయిరెడ్డి చేత ప్రెస్‌లో చెప్పించటం. హత్య ఆనవాళ్లు చెరిపివేయటం. హత్యకు రూ.40 కోట్లు సుపారీ ఇచ్చే స్తోమత జైలులో వున్న వారికి లేదు. 2019 ఎన్నికల 15లో





# అధికారంలోకి వస్తాం.. ప్రాజెక్ట్ పూర్తిచేస్తాం

**- వెలిగొండ నిర్వాసితులకు చంద్రబాబు హామీ -**



టిడిపి అధికారంలోకి రాగానే పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ప్రారంభిస్తానని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు తానే శంకుస్థాపన చేశానని చెప్పారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వటంతో పాటు అన్నీ విధాలుగా న్యాయం చేయగలనని హామీ ఇచ్చారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులు శుక్రవారం చంద్రబాబుని కలిశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు నేతృత్వంలో పెదఆరవీడు మండల రైతులు చంద్రబాబును కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రాజెక్టు నిర్వాసితులైన తమకు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చలని వాళ్ళు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద తెలుగు దేశం ప్రభుత్వం రూ.12.5 లక్షలు ఇచ్చేందుకు నాడు ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. అయితే తాము అధికారంలోకి వస్తే రూ.18 లక్షల ఇస్తామని వైసిపి నేతలు ప్రకటించినప్పటికీ, దాన్ని అమలు చేయలేదని నిర్వాసితులు వాపోయారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తున్నా పరిహారం ఇవ్వలేదని అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రకాశం జిల్లా కరువు 2లో




## రుషికొండగా మారిన కమ్మరాయ గుట్ట

**- యువగళం పాదయాత్రలో పరిశీలించిన లోకేష్**


చుట్టూ పచ్చటి పొలాలు, వాగులు, సెలయేర్లు మధ్యలో ఎత్తుగా ఉంటూ చిత్తూరు – పుత్తూరు ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారుల కనువిందు చేస్తున్న కమ్మరాయ గుట్టను యువగళం పాదయాత్ర సందర్భంగా శుక్రవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పరిశీలించారు. వైసిపి దొంగల చేతివాటంతో జిడి నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండలం కమ్మరాయగుట్ట కొండ కరిగిపోతోంది. కొందరు వైసిపికి చెందిన అక్రమార్కులు అడ్డగోలు తవ్వేస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా గండికొడుతూ అడ్డంగా దోచుకుంటున్నారు. సుందరమైన కొండ



కనుమరుగమవుతోందంటూ సమీప గ్రామాల ప్రజలు లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో తాము కమ్మరాయగుట్ట విషయంలో ఆందోళనకు దిగిన విషయాన్ని స్థానిక టిడిపి నేతలు ఈ సందర్భంగా లోకేష్‌కు తెలిపారు. చిత్తూరు నుంచి తచ్చూరు వరకు ఆరు లైన్ల 2లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 15వ రోజు




## 10-02-2023

### ఎస్ఆర్ పురం, జిడి నెల్లూరు నియోజకవర్గం, చిత్తూరు జిల్లా.

### సిగ్గులేని వైసిపి పాలకులారా... మీకు నా జోహార్లు!

ఈరోజు రేణుకాపురం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. ఎగువ కమ్మకండ్రికలో బెల్లం రైతులను కలిశాను. తమకు సరైన ధర లభించకపోగా, అధికారులనుంచి వేధింపులు ఎక్కువయ్యాయని, దీంతో తాము ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడానికి సిద్ధమవుతున్నామని జయశంకర్ నాయుడు అనే బెల్లం రైతన్న చెప్పాడు. ఈ గ్రామానికి చెందిన సుధాకర్ అనే రైతు మాట్లాడుతూ... మోటారుకు విద్యుత్ సౌకర్యం కావాలని అడిగితే లక్షన్నర కట్టాలని అంటున్నారని వాపోయాడు. ఎన్నికలపుడు ఉచితంగా ఇస్తామని ఇప్పుడు డబ్బులు అడుగుతున్నారు, అప్పోసొప్పో చేసి కరెంటు సరఫరా తీసుకున్నా మీటర్లు పెడతామంటున్నారు. ఇలాగైతే మేం వ్యవసాయం చేయాలో, వదిలేయాలో తెలియడం లేదని ఆవేదన చెందాడు. రాణిపురానికి చెందిన కన్నయ్యనాయుడు పాదయాత్ర దారిలో నన్నుకలిశాడు. 4లక్షలు ఖర్చుపెట్టి నాలుగు ఎకరాల్లో శనగపంట వేశాను. రూ.50వేలు మాత్రమే రాబడి వచ్చింది. మూడున్నర లక్షలు నష్టపోయానని చెప్పాడు. రూ.3వేలకోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తానని చెప్పిన జగన్మోసపురెడ్డీ... కన్నయ్యనాయుడన్నకు ఏం సమాధానం చెబుతావ్?

కాపుకండ్రికలో బలిజకాపు సామాజిక వర్గీయులు నన్ను కలిశారు. కాపు విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని పునఃప్రారంభించాలని కోరారు. కాపు కార్పొరేషన్ ద్వారా ఎటువంటి సాయం అందడం లేదని, టిడిపి అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించాలని, కాపుబిడ్డలు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుకునేందుకు రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలని విన్నవించారు. కాపుసోదరులకు నేను చెప్పేది ఒక్కటే. జగన్ రెడ్డి మాదిరి రాజకీయ అవసరాల కోసం కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాక వంచించడం మా నైజం కాదు. కాపు సోదరులకు రిజర్వేషన్ ఇచ్చే విషయంలో తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో ఉంది. అందుకు అనుగుణంగానే గతంలో అసెంబ్లీలో తీర్మానం చేసిన కేంద్రానికి పంపాం. అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను. కాపుకండ్రికలో ఎస్సీ సామాజికవర్గీయులతో ముఖాముఖి సమావేశమయ్యాను. పట్టాభి అనే అన్న మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన 1000 ఇళ్లు 75 శాతం పూర్తయ్యాయి. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని మా గ్రామానికి వచ్చిన నారాయణస్వామిని అడిగితే పెన్నూ, పేపరు ఇచ్చారు కానీ రాసే అధికారం లేదన్నారని చెప్పాడు. వెంకటేష్ అనే తమ్ముడు మాట్లాడుతూ... గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సులభంగా లోన్లు ఇచ్చేవారు, ఈ ప్రభుత్వం నిలిపేసిందని వాపోయాడు. ఏకాంబరం అనే సోదరుడు మాట్లాడుతూ... నాపై రెడ్లు దాడి చేశారు. నేను కేసు పెడితే రెడ్లపేర్లు లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తర్వాత వారు మా ఇంటికి వచ్చి మళ్లీ బెదిరించారు. పోలీసులు వారిపై కేసు నమోదు చేయకపోగా, కర్నాటక మద్యం అమ్ముతున్నానని నాపై రివర్స్ కేసు పెట్టారని వాపోయాడు. ముఖ్యమంత్రీ... నీ ముఠా వేధింపులతో ప్రతిరోజూ నరకయాతన అనుభవిస్తున్న నా ఎస్సీ, ఎస్టీ, బిసి సోదరులు ఈరోజు నిన్ను, నీ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేని నిస్సహాయులుగా ఉండొచ్చు. రేపటిరోజున వారు నిన్ను రాజకీయం భూస్థాపితం చేస్తారు... జాగ్రత్తగా ఉండండి. చివరిగా వైసిపి దొంగల అవినీతిదాహం కారణంగా కరిగిపోతున్న కమ్మరాయగుట్టను పరిశీలించాను. చుట్టూ పచ్చటి పొలాలు, వాగులు, సెలయేర్లు మధ్యలో చిత్తూరు - పుత్తూరు ప్రధాన రహదారిపై ప్రకృతి అందాలతో కనువిందు చేసే ఆ కొండపై స్థానిక వైసిపి బకాసురుల కన్నుపడి కళవిహీనంగా మారింది. వైసిపికి చెందిన అక్రమార్కులు అడ్డగోలు తవ్వేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి సుమారు రూ.250కోట్లవరకూ దోచుకున్నట్లు స్థానికుల ద్వారా తెలుసుకున్నాను. రాష్ట్రంలో వైసిపినేతల దోపిడీకి ఇదొక నిదర్శనం. ఆవు చేలోమేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న సామెత నాకు ఈ సందర్భంగా గుర్తుకువచ్చింది. విశాఖలో ఎ1, ఎ2లు రుషికొండ లాంటి చారిత్రాత్మక కొండను అడ్డంగా తవ్వేసి కోర్టులో కూడా చీవాట్లు తిన్న విషయం యావత్ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు. ఎవరు ఏమనుకున్నా, ప్రజాప్రయోజనాలు మంటగలిసినా మాకు రావాల్సిన వాటా మాకొస్తే చాలనుకునే తాడేపల్లి ప్యాలెస్ సిద్ధాంతం. న్యాయస్థానాలు ముఖాన ఉమ్మినా తుడిచేసుకొని వెళ్లే సిగ్గులేని పాలకులారా...
మీకు జోహార్లు.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

**16వ రోజు (11-02-2023) శనివారం**

**షెడ్యూల్ వివరాలు:**

జిడి నెల్లూరు నియోజకవర్గం

ఉదయం

8.00: ఎస్ఆర్ పురం హనుమాన్ టెంపుల్ విడిది కేంద్రంలో యాదవ సామాజిక వర్గీయులతో సమావేశం. అనంతరం పాదయాత్ర ప్రారంభం.

8.30: ఎస్ ఆర్ పురం హనుమాన్ టెంపుల్‌లో పూజలు.

8.55: ఎస్ఆర్ పురం గ్రామస్తులతో మాటామంతీ.

10.10: పుల్లూరు క్రాస్ వద్ద చెన్నయ్ టిడిపి ఫోరం ప్రముఖులతో భేటీ.

11.15: దిగువ మెడవడ ఎస్టీ కాలనీలో ఎస్టీ సామాజికవర్గీయులతో ముఖాముఖి.

11.30: పిల్లారి కుప్పం క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.

12.20: మూలూరులో స్థానికులతో మాటామంతీ.

12.45: వెంకటాపురంలో స్థానికులతో మాటామంతీ.

2.35: వెంకటాపురంలో భోజన విరామం

**సాయంత్రం**

3.35: వెంకటాపురంలో యువనేత ఎదుట పలువురు పార్టీలో చేరిక.

4.15: చిలమకూలపల్లెలో స్థానికులతో మాటామంతీ.

4.50: ఉడమలకుర్తిలో స్థానికులతో మాటామంతీ.

6.40: కఠారిపల్లి జంక్షన్‌లో స్థానికులతో మాటామంతీ.

7.05: కొత్తూరు విడిది కేంద్రంలో బస.

## అధికారంలోకి వస్తాం.. ప్రాజెక్ట్ పూర్తిచేస్తాం

(మొదటిపేజీ తరువాయి)
ప్రాంత అవసరాలను గుర్తించి తాను వెలిగొండ ప్రాజెక్టుకు తలపెట్టినట్లు తెలిపారు. 2004 తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనులు సాగలేదని అన్నారు. అయితే 2014 తరువాత మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్టర్లతో ఉన్న ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించి పనులు వేగవంతం చేసినట్లు తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ప్రాజెక్ట్ లో మిగిలిఉన్న 10 శాతం పనులను కూడా పూర్తి చెయ్యలేకపోయిందని దుయ్యబట్టారు. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020కే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యేది అన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా జగన్ నాశనం చేశాడని, సిఆర్డిఎకు అప్పులు ఇచ్చిన బ్యాంకులు ఇప్పుడు వసూలు కోసం నేరుగా రావడం రాష్ట్ర దుస్థితికి నిదర్శనం అన్నారు. ఒకప్పుడు తెలంగాణలో భూముల రేట్లు తక్కువ ఉండేవి, ఇప్పుడు వైసిపి పాలనలో ఏపిలో భూముల రేట్లు పడిపోయి తెలంగాణలో రేట్లు పెరిగాయని అన్నారు. ఇప్పటికీ రాజధాని విషయంలో లేని అధికారం ఉందని చెపుతూ జగన్ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.

## రుషికొండగా మారిన కమ్మరాయ గుట్ట

(మొదటిపేజీ తరువాయి)
జాతీయ రహదారి నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు దక్కాయి. జాతీయ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూసమీకరణ చేపట్టింది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారి నిర్మాణ పనులు ప్రారంభించిన గుత్తేదారు సంస్థ, నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ కోసం స్థానిక అధికార పార్టీ నేతలను ఆశ్రయించింది. ప్రభుత్వ సంపదను కొల్లగొట్టే విషయంలో నిష్ణాతులైన వైసిపి నేతలు కమ్మరాయగుట్టను కరిగిస్తూ, అందినంత దోచుకుంటున్నారు. రహదారిపై పరిచే కంకర నుంచి వాటిపై వేసే మట్టివరకు వైసిపి కీలక నేతల కనుసన్నల్లోనే సాగుతున్న విషయాన్ని స్థానిక నేతలు లోకేష్ దృష్టికి తెచ్చారు. కమ్మరాయగుట్ట వద్ద తవ్వకాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. 45కిలోమీటర్ల రహదారికి అవసరమైన కంకర, గ్రావెల్ తవ్వకం ద్వారా ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.250 కోట్ల మేర నష్టం వాటిల్లుతోందన్నారు. రాష్ట్రంలో వైసిపినేతల దోపిడీకి ఇదొక నిదర్శనమని లోకేష్ పేర్కొన్నారు.

## మైక్రో క్లస్టర్‌ల ఏర్పాటు ద్వారా ఉద్యోగావకాశాలు

**- యువతకు నారా లోకేష్ హామీ**

టిడిపి అధికారంలోకి రాగానే అన్నీ జిల్లాలలో మైక్రో క్లస్టర్ లు ఏర్పాటు ఏర్పాటు చేసి పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగానే యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. పరిశ్రమలు, వ్యాపారస్తులకు వేధింపులు లేకుండా చేయటంతో పాటు, అన్నిరకాల అనుమతులు సులభంగా లభించేలా సింగిల్ విండో విధానాన్ని తీసుకురాగలమని చెప్పారు. యువగళం పాదయాత్రలో వున్న లోకేష్ ను శుక్రవారం రేణుకాపురం క్యాంప్ సైట్ వద్ద బెంగుళూరు లో స్థిరపడిన జిడి నెల్లూరు వ్యాపారస్తులు కలుసుకున్నారు. జగన్ పాలనలో జె టాక్స్ కు భయపడి, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు పారిపోతున్నారని లోకేష్ చెప్పారు. అమరరాజా పరిశ్రమ తరలిపోయినందువల్లనే 20వేల మంది రాయలసీమ యువకులు ఉద్యోగావకాశాలు కోల్పోయారన్నారు. అనంతపురం నుంచి జాకీ పరిశ్రమ, కమిషన్ లు చెల్లించలేక తరలిపోయిందని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు పదిలక్షల కోట్ల విలువైన పెట్టుబడులున్న పరిశ్రమలు తరలి వెళ్లిపోయాయని వెల్లడించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో రాష్ట్రం అధః పాతాళానికి దిగజారిపోయినని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత ప్రయోజనాలకోసం జగన్ యువత భవిష్యత్ ను



బలిపెట్టారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే 'రీ బిల్డ్ ఏపీ' పేరుతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పారు. టిడిపి హయాంలో వున్నప్పుడు పారిశ్రామికాభివృద్ధి లో అగ్రస్థానంలో వుందన్నారు. రాయలసీమను ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ హబ్ గా తయారు చేసినట్టు చెప్పారు. విశాఖలో ఐటి కంపెనీల ఏర్పాటుకు కృషి చేసినట్టు తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర ధరలు, కరెంటు బిల్లులు,
చెత్తపన్నులపై భారం మోపి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.
వితంతు పెన్షన్లు రకరకాల కారణాలు చెప్పి తీసేస్తున్నారు.
– పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే



# టిడిపి బలోపేతానికి కృషి చేస్తాం : మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



టిడిపి జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు లక్కవరపుకోట మండలం, లక్కవరపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల మల్లు నాయుడు ఆధ్వర్యంలో శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్ "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వ హించడం జరిగింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ 2019 ఎన్నికల తరువా త జగన్ రెడ్డి ముఖ్యమంత్రి పరిపాల నలో ఈ నాలుగు సంతవ్స రాలుగా రాష్ట్ర ప్రజలందరూ కూడా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నా రంటే కారణం రాష్ట్రంలో పరిశ్రమలు, అభివృద్ధి, యువతకు, ప్రజలకు పనులు లేకపోవడమే, అప్పులే అన్నారు. అందుకే మన మందరము కూడా మరల టిడిపి బలోపేతానికి, చంద్రబాబు నాయుడుని సీఎం చేయడము వలన రాష్ట్రంలో పరిశ్రమలు, అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు తెచ్చి, మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. స్థానికులు పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, తదితరలు గురించి ఆమెకు వివరించారు. "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులకు ధాన్యం కొనుగోలు ఆర్.బి.కె లు ద్వారా చేయ డం లేదని, గిట్టుబాటు ధరలు కూడా ఇవ్వడం లేదని చెప్పడము జరిగింది.

# ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటికి ప్రచారం : మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు సూచనలతో 65 వ వార్డు బి సి రోడ్ ప్రియదర్శన్ కాలనీ బాపూజీ కాలనీలో లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగాలో ఇంటి ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందని విశాఖ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు, ప్రధాన కార్యదర్శి కర్రి కృష్ణ, క్లస్టర్ ఇంచార్జ్ అంగకృష్ణ, దట్ల శ్రీనివాస్ రాజు గాజువాక నియోజకవర్గ బి సి విభాగం ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు రట్టి సంతోష్, తదితరులు పాల్గొన్నారు. మహిళా చెత్త పన్నులు రద్దు చేయాలి, నిత్యావసర వస్తువుల ధరలు, కరెంట్ బిల్లులు అధికముగా వస్తున్నాయి, వృద్ధులు రకరకాల కారణాలతో మా పెన్షన్లు తీసివేసారని వాపోయారు ,



డ్రైనేజి, విధి లైట్లు వెలగడం లేదు అని ఎన్నిసార్లు చెప్పిన రిపేర్ చేయడం లేదని వాపోయారు.

చెత్త పన్నులు పన్నులు కట్టమనడం గోరమని వారిబాధలను వ్యక్తం చేశారు. నేతాజీ కాలనీ లో వితంతు పెన్షన్ లు రక రకాల కారణాలతో తీసేశారని ఎక్కువగా వృద్ధప్య మహిళలు తమ ఆవేదన ను వ్యక్తం చేశారు.

### ముఖ్య గమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింద మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించటం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, పై భాగంలో మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. వార్తలు పంపాల్సిన మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



మాజీ మంత్రివర్యులు విశాఖ ఉత్తర నియోజ కవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు 43వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొయిలాడ వెంకటేష్ జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, నియోజకవర్గ బి సి సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, 14వ వార్డు ప్రెసిడెంట్ గొంప ధర్మారావు, 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవి కుమార్, 42వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంక టరమణారావు సెక్రటరీ ముక్కి రామకృష్ణ, 55 వ వార్డు ప్రెసిడెంట్ వీరు బాబు, స్థానిక నాయ కులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



పాలకొండ మండలం వాటపాగు గ్రామ పంచాయతీలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాలకొండ నియోజ కవర్గం ఇంచార్జ్ శ్రీ నిమ్మక.జయక్రిష్ణ ,నాయ కులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేసారు.

## వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం : కే ఏ నాయుడు



గంట్యాడ మండలం మధుపాడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గం ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే డా.కే.ఏ.నాయుడు పాల్గొని ప్రజలతో ప్రస్తుత పాలన పై చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, గతంలోనే గ్రామానికి పంచాయితీ భవనం మంజూరు చేసినా, ఈ ప్రభుత్వం తీరు మూలంగా ఇప్పటికీ పునాది స్థాయిలోనే ఉందని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు డబ్బులు వచ్చే పని మాత్రమే చేస్తారని, అందుకే త్రాగునీరు సరఫరాకి కావాల్సిన ట్యాంకులు నిర్మించడం మానేసి ఇంటింటికీ కొళాయి పాయింట్లు ఇస్తున్నారని ఏద్దేవా చేశారు. ట్యాంక్ లేకుండా నీరు ఎలా ఇస్తారని, చిత్తశుద్ధి ఉంటే ట్యాంకులు నిర్మించి, కొళాయి పాయింట్లు ఇస్తారని అన్నారు. మండుటెండలు మొదలైనా ఇప్పటికీ ఉపాధి పనివారికి తగిన ఏర్పాట్లు చేయలేదని, రోజువారీ కూలీ కూడా తక్కువగా ఇస్తున్నారని అన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్వాసిత గ్రామాల్లో ఉద్రిక్తత



భోగాపురం మండలం మరడ పాలెంలో ఇళ్లను కూల్చడానికి వచ్చిన రెవెన్యూ అధికారులతో నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు మాట్లాడి నిర్వాసితులకు మద్దతుగా నిలిచారు. తమకు రావాల్సిన బెనిఫిట్స్, నిర్వాసిత కాలనీల్లో సదుపాయాలు కల్పించిన తర్వాతే గ్రామాలను ఖాళీ చేస్తామని గ్రామస్థులు వాపోయారు. అన్ని బెనిఫిట్స్ ఇచ్చేశాం ఇంకేం లేవంటూ గ్రామస్థులను హెచ్చరించారు. నిర్వాసితులకు మద్దతుగా నిలచిన నెల్లిమర్ల జనసేన నాయకులు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, భోగాపురం సీనియర్ నాయకులు నీలపు అప్పలరామి రెడ్డి ,కోరాడ తాతారావు, క్లస్టర్ ఇంఛార్జిలు దాసరి అప్పలస్వామి, పిడుగు తోటరావు, మత్యకర సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి ఎల్లాజి , తెలుగు యువత అధ్యక్షులు సరగడ తోగులురెడ్డి ,మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సీరపు శ్రీను, ముంజేరు ఎంపీటీసీ పిడుగు వెంకటసత్యం,నియోజక వర్గం యువజన ఫౌండేషన్ అధ్యక్షులు రౌతు రామకృష్ణ పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్ర ప్రజలు భస్మాసురుడు (జగన్) చేతిలో ఇరుక్కుపోయారు. ఈ భస్మాసురుడి కబంద హస్తాల నుండి కాపాడగల శక్తి ఒక్క తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకే సాధ్యం.

– చిన రాజప్ప , మాజీ మంత్రి



## ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్న జగన్ : అయితాబత్తుల



అమలాపురం నియోజకవర్గం అమలాపురం రూరల్ మండలంలోనీ నడిపూడి గ్రామంలోనీ గ్రామ కమిటీ అధ్యక్షులు కుంపట్ల శ్రీనివాస్ అధ్యక్షతన, మాజి జడ్పీటీసీ, జిల్లా తెలుగుమహిళా ప్రధానకార్యదర్శి అధికారి జయవేంకట లక్ష్మి,బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు .అనంతరం ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ తుగ్లక్ పాలన చేతున్నాడని,జీవో నెంబర్ 1 తెచ్చి ప్రతి ప్రతిపక్షాల గొంతూ నొక్కాలని చూస్తున్నాడని,లోకేష్ పాదయాత్ర ఎలాగైన ఆపాలని చుతున్నాడని తెలి పారు. ఈ కార్యక్రమం లో మల్లుల పోలయ్య,పెద్దిరెడ్డి రాము,మట్టా మహాలక్ష్మి ప్రభాకరావు, యెరుబండి వెంకటేశ్వరావు,పొలమూరి ధర్మపాల్,బత్తుల ప్రసాద్,రాజులపూడి భీముడు, బడుగు సత్యనారా యణ,మంద గెద్దాయ్య,చోల్లంగి సాయిబాబా, కైరం రాము, రంకిరెడ్డి బుజ్జి, కైరం సత్తిబాబు, ఆకుల సత్తిబాబు, గొలకోటి చిన్న,ఈతకోట నాగేశ్వరావు,కాట్రూ కృష్ణ,కాశీన జయనాథ్,మట్టా చిన్న,సెనగన మల్లేశ్వరావు,మోటురి బాలాజీ, నడింపల్లి అర్జునవర్మ, గోసంగి ఆనందరావు,ముత్తబత్తుల రమణ, ఎన్. సత్యనారాయణ, కే.శ్రీనివాసరావు, నిమ్మకాయల రాజు,తదితరులు అధికాశంఖ్యలో పాల్గొన్నారు.



సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం లో నల్లమడ మండలం లో గోపేపల్లి పంచాయితీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో ప్రసంగిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి , గ్రామ కార్యకర్తలు టిడిపి అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు గోస్పాడు మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి గారు, గోస్పాడు గ్రామ నాయకులు విశ్వనాథ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పెద్ద హుస్సైన్, శ్రీనివాసులు, రాజు, వెంకటయ్య, చిన్న హుస్సేన్, బాలన్నా, కేశవ, గోస్పాడు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

## రాష్ట్ర ప్రజలకు నేను ఉన్నాను అంటూ చంద్రబాబు చేసే పర్యటనతో ప్రజలకు ఊరట



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈనెల, 15,16,17, తేదీల్లో జగ్గంపేట, పెద్దాపురం, అనపర్తి నియోజకవర్గాల్లో జరిగే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటున్న చంద్రబాబు కార్యక్రమం విజయవంతం చేయాలని, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యేలు ఇన్చార్జ్ లతో గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో యనమల మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఈ ముఖ్యమంత్రి అవగాహన రాహిత్యం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని రాష్ట్ర ప్రజలు భస్మాసురుడు (జగన్ రెడ్డి ) చేతిలో ఇరుక్కు పోయారని అటువంటి భస్మాసురుడు కబంద హస్తాల నుండి కాపాడగల శక్తి ఒక్క తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడు కే సాధ్యం అని అన్నారు, మాజీ మంత్రి రాజప్ప, జగ్గంపేట ఇన్చార్జ్, జ్యోతుల నెహ్రూ, అనపర్తి ఇన్చార్జ్ పడాల రామకృష్ణారెడ్డి, మాట్లాడుతూ ఎక్కడో శ్రీలంకలో కరువు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్నాం, ఇప్పుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారని, యువత ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకే ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు భరోసా కల్పించేందుకు మన జిల్లాకు వస్తున్నారని అసలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ అని మళ్ళీ టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు మరింత పెంచి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేదల ఆకలిని తీరుస్తున్న 'వర్మ అన్న క్యాంటీన్'

పేదవాడికి రాష్ట్రంలో అన్నా క్యాంటిన్ ద్వారా 5 రూ.లకే భోజనం దొరికేదో దానిని ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని రద్దు చేసారు. మరలా "వర్మాస్ కావ్య పౌండేషన్" ద్వారా మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ ఆధ్వర్యంలో ప్రతి గురువారం పట్టణమునకు కూరగాయల మార్కెట్కు వచ్చే పేదలు కోసం అన్న క్యాంటిన్ పేరుతో ప్రతి గురువారం నాడు మధ్యాహ్నం 12గం.ల నుండి 2గం.లు వరకూ భోజనం సదుపాయం కల్పించారు. మేము సుదీర ప్రాంతాలు నుండి ప్రతి గురువారం సంత మార్కెట్ కు వచ్చే మహిళలు, ఆడపడుచులు, ప్రజలందరూ కోసం వర్మ అన్నా క్యాంటిన్ ద్వారా ఉచితంగా భోజన సదుపాయం కలిపి స్తున్నారు. చంద్రబాబు నాయుడు పేదవాడు ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసారో అదే విధముగా వర్మ పేదవారిని ఆదుకుంటున్నారని అన్నారు.

జగన్ మోహన్ రెడ్డి పేద వాడి నోటి దగ్గర కూడి లేకుండా చేసారని, పేద వాడు ఆకలితో మరణించే పరిస్టితి ప్రభుత్వం తీసుకువచ్చింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : ఉమామహేశ్వరనాయుడు

చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. 10వ తేదిన అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండల కేంద్రంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమనికి కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.గ్రామస్తులు పూల వర్షంతో ఉమా మహేశ్వర నాయుడు కు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగు తూ స్థానిక సమస్యలను అడుగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న రచ్చ కట్ట వద్ద ఉమా మాట్లాడుతూ ఈరోజు ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు వైసీపీ పాలన అంతా దోపిడి దుర్మార్గం అక్రమాలు దౌర్జన్యాలకే



పరిమితమయ్యారని విమర్శించారు. టిడిపి హయాంలో బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు అభివృద్ది చెందారని గుర్తు చేశారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం గా చేయడానికి గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేద్దాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించింది.ఈ కార్యక్రమం లో మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

న్యాయం కోసం ఢిల్లీ వీధుల్లో పోరాటం. వివేకా హత్య కేసులో చెల్లికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి జగన్ మహిళా లోకానికి ఏం చేస్తారు ?

– పంచుమర్తి అనురాధ





## ఆర్భాటం తప్ప అభివృద్ధి శూన్యం

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం కంచికచర్ల టౌన్ 6వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబరాలు అంబరాలను అంటుతున్నాయి అభివృద్ధి మాత్రం అటకెక్కిందన్నారు. నియోజకవర్గ దేవుడు, మహనీయుడు స్వర్గీయ దేవినేని వెంకటరమణ 50 పడగల ఆసుపత్రిని ఆనాడే సామాన్య ఆసుపత్రి విస్తరణ పునర్నిర్మాణ కార్యక్రమానికి ఎటువంటి హంగు ఆర్భాటాలు, లేకుండా శంకుస్థాపన చేసి పేద ప్రజల పక్షాన నిలబడ్డాడు. దానిని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు శాసనసభ్యులుగా ఉన్న తొలినాళ్లలోనే ప్రజల సౌకర్యార్థం ప్రారంభోత్సవం చేశారు.అది తెలుగుదేశం పార్టీ ఘనత. ఈనాడు వంద పడకల ఆస్పత్రి మంజూరుకే ఇంతలా ఆర్భాట ప్రచారమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథపురంలో 'రచ్చబండ'

కంకిపాడు మండలం, జగన్నాథపురం గ్రామం నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. పెనమలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ శ్రీ బోడె ప్రసాద్ నాయకత్వంలో ముందుగా గ్రామ పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరిట ప్రధాన వీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. జగన్ రెడ్డి దోపిడీ పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంచి పెడుతూ, గ్రామస్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అభిప్రాయాలు సేకరించారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెనమలూరు నియోజకవర్గ పరిశీలకులు శ్రీ జువ్వా రామకృష్ణ (రాంబాబు) హాజరయ్యారు.



తెనాలి నియోజకవర్గం తెనాలి మండలం ఖాజీపేట గ్రామంలో జరిగిన జనజాగృతి యాత్ర, ఇదేమికర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రివర్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు.

# వైసిపి బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయం

### తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్

వైఎస్. జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలతో త్వరలోనే వైఎస్సార్సీపీ బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయమని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం 3వ డివిజన్ కామినేని నగర్ (మహానాడు రోడ్డు చివర) ప్రాంతంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై జగన్మోహన్రెడ్డి అవలంభిస్తున్న విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెల్సుకున్నారు. అనంతరం రూ.65 వేలు విలువ చేసే రెండు టిఫిన్ బళ్ళు, ఒక తోపుడు బండిని పార్టీ కార్యకర్తలు కె. రంగారావు, పి.సావిత్రి, పి.గౌరిలకు జీవనోపాధి నిమిత్తం ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ అబద్ధాన్ని కూడా అనేక సార్లు చెబితే నిజం అవుతుంది అన్నట్లుగా జగన్మోహన్రెడ్డి అండ్ కో వ్యవహరిస్తోందన్నారు. లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని చెప్పారు. జగన్మోహన్రెడ్డి అండ్ కో యువగళానికి జనం లేరని, స్పందన లేదని చెప్పి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు.




యువగళంకు స్పందన లేదని ప్రచారం చేయాలని జగన్మోహన్రెడ్డి అనుకుంటున్నారని, అబద్ధాన్ని నిజమని నమ్మించడానికి ప్రయత్నించిన వారు చాలా మంది ఇప్పటికే బంగాళాఖాతంలో కలిసిపోయారని గద్దె రామమోహన్ అన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో ఆయన చేసిన తప్పులకు త్వరలోనే వైఎస్సార్సీపీ బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో యువతకు ఉద్యోగాలు లేక గంజాయి, మద్యానికి బానిసలుగా మారుతున్నారని వారిని చైతన్యం చేయడానికి యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని చెప్పారు. యువగళానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. అబద్ధాలను ఒక సారి చెప్పి నమ్మించగలరని, జీవితాంతం అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించలేరన్నారు. ఈ కార్యక్రమంలో చలసాని శ్రీనివాస్,గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' విశేష స్పందన



స్థానిక బోసుబొమ్మ సెంటర్ లోని పట్టణ తెలుగుదేశం కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొమ్మసాని ఉమామహేష్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ శావల దేవదత్ , పార్టీ పరిశీలకులు చింతాబత్తిన శ్రీనివాసరావు (చిట్టిబాబు), మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య మాట్లాడుతూ... ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మనమందరం సంయుక్తంగా పనిచేసి విజయవంతం చేయవలసిన బాధ్యత వుందన్నారు. సాధారణ ఎన్నికలకు ఇంకా సమయం సంవత్సరం కాలం మాత్రమే ఉంది. మనందరం కష్టపడి పనిచేయాల్సిన బాధ్యత మనందరి మీద ఎంతో బాధ్యత ఉంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన ఉంది. ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు ఎమ్మెల్యేలను నాయకులను నిలదీస్తున్నారు.. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసింది అభివృద్ధి. వైసీపీ ప్రభుత్వం చేస్తుంది విధ్వంసం. నారా లోకేశ్ యువగళం పాదయాత్ర పైన ఈ వైసీపీ చేస్తున్న అరాచకాలను సోషల్ మీడియా వేదికగా మనం తెలియజేయాలి. ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రం చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. ఈ జగన్ మోహన్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పరిపాలన చేస్తున్నారు.

# వైసిపి రైతు ప్రభుత్వం కాదు.. రైతు దగా ప్రభుత్వం

### నెట్టెం రఘురాం, శ్రీరాం తాతయ్య

రాష్ట్రంలో జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని నెట్టెం రఘురాం, శ్రీరాం తాతయ్య అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. రైతు భరోసా, పంట నష్ట పరిహారం, సున్నా, వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు యంత్రపరికరాల పంపిణీలో వైఫల్యం చెందారు. రైతు భరోసాను రైతు దగా చేశారు. మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, రూ.4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల నిధి ఏర్పాటుచేయలేదు. ఆర్బీకేల పేరుతో ఆర్భాటమే తప్ప. రైతుకు ఒరిగింది ఏమీ లేదు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధాన్యం బకాయిలు పెట్టిన చరిత్ర జగన్ రెడ్డిదే. ఇప్పటికీ 2వేల కోట్లకు పైగా ధాన్యం బకాయిలు ఉన్నాయి. రాయలసీమ, ఇతర మెట్టప్రాంతాల్లో వ్యవసాయానికి వరప్రసాదిని డ్రిప్ ఇరిగేషన్ ను అటకెక్కించారు. రాయితీపై అందించే సూక్ష్మపోషకాల పంపిణీని నిలిపివేశారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఏపీలో 93.2శాతం రైతు కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయాయి. రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానానికి, కౌలు రైతు ఆత్మహత్యల్లో 2వ స్థానానికి నెట్టారు. ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు రూ.7 లక్షల పరిహారం అందడం లేదు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గూడూరును నెల్లూరు జిల్లాలోకి తీసుకువస్తాం. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలకు మొండి చెయి చూపించారు. పేదల పొట్టకొడుతున్నారు.

– పాశం సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే





## ఇంటింటికి తెలుగుదేశం : పాశం సునీల్ కుమార్



ఇంటింటికి తెలుగుదేశం పాదయాత్ర 4వ రోజు పర్యటనలో భాగముగా గూడూరు 2వ పట్టణం ఇందిరా నగర్ నందు పాదయాత్రలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే గూడూరు ను నెల్లూరు జిల్లాలోకి తీసుకువస్తామని, గత నాలుగు రోజులుగా పాదయాత్రగా ఇందిరానగర్ ప్రాంతమంతా పర్యటించామని ఇక్కడ ముఖ్యంగా రోడ్లు కాలువలు పారిశుద్ధ్యం వీధిలైట్లు సమస్య ప్రధానంగా ఉన్నాయని ఇక్కడ ప్రజలు నా దృష్టికి తీసుకుని వచ్చారని, ఇక్కడ జరిగిన అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిందే కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని పట్టించుకున్న నాధుడు లేడని అన్నారు.

ప్రజలందరూ తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారని, ఒక్క ఛాన్స్ అంటూ తప్పు చేశామని స్థానికులు వాపోతున్నారు. పాదయాత్రలో నా వెంట నడుస్తూ నాకు మద్దతు తెలుపుతున్న ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడి స్థానిక నాయకులకు అలాగే పట్టణ నియోజకవర్గ జిల్లా రాష్ట్ర నాయకులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర /పార్లమెంట్ /నియోజకవర్గం /మండలం /పట్టణం వార్డు/ అనుబంధం సంఘాల సభ్యులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సర్వేపల్లి నియోజకవర్గం, ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని, తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్. కొండాపురం మండలం సాయిపేటలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం మండలంలోని కొలభిమునిపాడు గ్రామంలో మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి " కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు యూనిట్ ఇన్చార్జిలు గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనారిటీల ద్రోహి జగన్ : పోలంరెడ్డి దినేష్ రెడ్డి



బుచ్చిరెడ్డి పాలెం మునిసిపాలిటీ లో 7వ వార్డులో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఖాజానగర్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శాసన సభ్యులు గా కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. సిమెంట్ రోడ్లు, షాధి మంజిల్,ఇళ్ళ నిర్మాణం,మసీదు రిపేర్లు ఇలా అనేక అభవృద్ధి కార్యక్రమాలు చేశారు అని తెలిపారు. 600 మందికి వ్యక్తిగత లోన్లు, పొదుపు లోన్లు, కుట్టుమిషన్లు, వందల సంఖ్యలో పించెన్లు,అందరికీ రంజాన్ పండుగ తోఫా అందించిన ఘనత పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి దక్కుతుంది తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది అని తెలిపారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ప్రసన్న ఎన్ని లోన్లు ఇచ్చారు. ఎంతమందికి పింఛన్లు ఇచ్చారు,ఎన్ని కుట్టు మిషన్లు ఇచ్చారు. ఎన్ని ఇల్లు కట్టించి ఇచ్చారు,చెప్పగలరా అని ప్రశ్నించారు. కనీసం కాలువలు కూడా పూడిక తియ్యాలని దౌర్భాగ్యం ఖాజానగర్ ఉండటం దురదృష్టం,వందల సంక్యలో పందులు తిరుగుతుంటే,దోమలు ఈగలు దెబ్బకి అంటూ రోగాలు వస్తుంటే పట్టించుకునే నాధుడు లేడు అని తెలిపారు. అందుకే ముఖ్యమంత్రి జగన్,శాసన సభ్యులు ప్రసన్న మైనార్టీ ద్రోహులు అని చెప్తున్నాం అని తెలిపారు. తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు వస్తారు,కోవూరు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తాం మనార్టి హక్కులు కాపాడుతాము అని తెలిపారు. ఈకార్యక్రమంలో 7 వ వార్డు మైనారిటీ నాయకులు,మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## డూండి రాకేష్‌పై సీఐ చేయి చేసుకోవడం దారుణం



చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు లో జరుగుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండీ రాకేష్ పై సీఐ చేయి చేసుకోవటం హేయమైన చర్యాని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్రలో పాలుపంచుకోవడానికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు రాకేష్ చెక్ చేసుకున్న సిఐ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు పార్టీ అధ్యక్షులు అందరూ కోరడం జరిగింది వెంటనే ఆ సీఐ మీద డిజిపి చర్యలు తీసుకోవాలని కోరారు.సిఐ వైసీపీ నాయకుల్లా ప్రవర్తించడం బాధాకరం .ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు చేసుకుంటారు సభలు పెట్టుకుంటారు అంతే కానీ ఈ విధమైన దౌర్జన్యం చేయడం, చేయి చేసుకోవటం ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా చేస్తున్నారని అన్నారు. ఒంగోలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపోతు దుర్గాప్రసాద్ , నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



యర్రగొండపాలెం పట్టణంలోని చెంచు పాముల వీది, డేవిడ్ మేరీ స్కూల్ వీది తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం లో పాల్గొని ప్రతి ఇంటిని సందర్శించి కరపత్రాలను పంచుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియపరచిన యర్రగొండపాలెం నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన కొండాపురం మండలం సాయిపేట గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ అబ్దుల్ అజీద్ , జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ శ్రీ చెంచల బాబు యాదవ్ , అన్ని మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారు. ఈ కష్టాలన్ని తొలగాలంటే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలి.

– భూమా బ్రహ్మానందరెడ్డి



# శనగ పంటను కొనుగోలు చేయాలి



2022-2023 రబీ కాలంలో పండిన బుడ్డ శనగ పంటను తక్షణమే కొనుగోలు చేయాలని కమలాపురం మండల వ్యవసాయ ఉపసంచాలకులు నరసింహారెడ్డికి కమలాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. గత సంవత్సరం రబీ కాలములో పడిన పంటల కొనుగోలు విషయంలో అధికారులు గాని పాలకపక్షం నిర్ణయం కారణంగా పంటల కొనుగోలు ఆలస్యంగా జరపడంతో రైతులు పండిన పంటను నిల్వ చేసుకునే సదుపాయం లేక దళారులకు అమ్ముకోవాల్సి వచ్చింది. దానివల్ల దళారులే లబ్ధి పొందడం తప్ప రైతులకు ఎటువంటి ఉపయోగం జరగలేదు. కావున ఈ సంవత్సరమైనా ముందు జాగ్రత్తగా రైతులకు మేలు చేయాలని సంకల్పం ఉంటే తక్షణం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల పండించిన పూర్తి పంటను అంటే ప్రతి గింజను కూడా రైతు భరోసా కేంద్రం ద్వారానే కొనుగోలుకు ఏర్పాటు చేయాలని కమలాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు ఖాదర్ భాషా, జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి జిల్లా బి.సి ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, దాదిరామయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎర్రబల్లి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చెన్నారెడ్డిపల్లెలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బారామిరెడ్డి ఆధ్వర్యంలో చెన్నారెడ్డిపల్లె లో జరిగిన "" ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి కార్యక్రమంలో జాంబపురం రమణారెడ్డి, చెన్నారెడ్డి పల్లె నాయకులు వెంకటాద్రి, మురళి , రాజశేఖర్,పెద్దయ్య,సూర్య రాయల్, సాగర్ ,అరుణ్ తేజ్,దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.




## వైసిపి నేతల గుండెల్లో గుబులు

గత 14 రోజుల నుండి జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర చేస్తున్నారు. ఈ వైకాపా ప్రభుత్వం ప్రతిరోజు అడ్డంకులు పెడుతుంది ఎందుకు. ఈ వైకాపా ప్రభుత్వానికి నారా లోకేష్ పాదయాత్ర అంటే వణుకు వస్తుందని హిందూపురం టిడిపి నాయకులు అన్నారు. అమరావతి రాజధాని విషయంపై ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి ఏకైక రాజధాని ఆంధ్రప్రదేశ్ కానీ ఈ ముఖ్యమంత్రి అమరావతి కాదు విశాఖపట్నం ని అంటున్నాడు ఒకపక్క సుప్రీంకోర్టులో అమరావతి రాజధాని విషయంపై చర్చ జరుగుతోంది కానీ కనీసం కోర్టులు మీద గౌరవం లేని ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్య క్రమంలో తోట వాసుదేవా, హిందూపురం పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లెల్లా టి.యెన్.యెస్.యెఫ్. ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇర్షాద్, మండల సురేష్ బాబు బొగ్గు వినోద్ హరి షేక్ హరి ఐటిడిపి మండల రామమోహన్ పాల్గొన్నారు.



## అవినీతిపై చర్చకు సిద్ధం

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం కేంద్రంలో రాష్ట్రమంత్రి ఉషశ్రీ చరణ్ తెలుగుదేశం పార్టీ నాయకులపై చేసిన సవాళ్లను స్వీకరించి శుక్రవారం పట్టణంలోని మసీద్ సర్కిల్లో మంత్రి అవినీతిపై చర్చకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి బయలుదేరారు. పోలీసులు అడ్డుకున్నారు . ఎక్కడ మంత్రి అక్రమాలు బయట పడతాయో అని అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసులను పంపించడం సిగ్గుచేటు.

# జగన్‌వి డైవర్షన్ పాలిటిక్స్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నది డైవర్షన్స్ పాలిటిక్స్ అని తిరుపతి మాజీ శాసన సభ్యురాలు మన్నూరు సుగుణమ్మ వ్యాఖ్యానించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విభజింపబడ్డ ఆంధ్రప్రదేశ్ కు రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేయడానికి ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం జగన్ శాసనసభలో సమ్మతించి నేడు అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో మాట మారుస్తూ రాష్ట్ర ప్రజలను డైవర్షన్స్ చేస్తున్నాడని అన్నారు. శివరామకృష్ణ కమిటీ ద్వారా నూతన రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసుకోవడానికి ఆనాడు కేంద్రం నుండి 2500 కోట్లతో 2017 ఏప్రిల్ 23న ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శిలాఫలకం వేయడం జరిగిందన్నారు. అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించేలా అసెంబ్లీ భవనాన్ని నిర్మించడానికి ఆనాటి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బుల్లట్ రమణ, చినబాబు, మహేష్ యాదవ్, రజనీకాంత్, విశ్వనాథం, ఆముదాల తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విధ్వంస పాలన



కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం కొట్లూరు గ్రామపంచాయతీ పరిదిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వల్లూరు మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలలో వైసీపీ పార్టీపై వ్యతిరేకత ఎక్కువైంది. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో అబద్ధాల హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలపై విధ్యాంస పాలన జరుపుతున్న జగన్ రెడ్డి. ప్రజలలో వైసిపి పార్టీపై వ్యతిరేకత ఎక్కువైందన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, కడప పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు,

## కళ్యాణదుర్గంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

అనంతపురం జిల్లా,కళ్యాణదుర్గం మండలం,ముద్దినాయన పల్లి పంచాయతీ కపర్లాపల్లి గ్రామంలో రూరల్ కన్వీనర్ గోళ్ళవెంకటేశులు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఉన్నం హనుమంత రాయచౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి , సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున పాల్గొన్నారు. ఇంటిఇంటికి తిరిగి ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రతి ఒక్కరికి తెలిసేలా ఇదేం కర్మ రా కార్యక్రమము ద్వారా తెలియపరచి ప్రజలను చైతన్యపరచారు.

## నైనారు పున్నారావుకి పరామర్శ

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నైనారు పున్నారావు మోకాళ్ళ నొప్పితో గత కొంతకాలంగా బాధపడుతూ ఇటీవల చెన్నైలోని అపోలో హాస్పిటల్‌లో రెండు మోకాళ్ళకు శస్త్రసికిత్స చేయించుకున్నారు. స్వగ్రామమైన జంగాల పల్లెకు విచ్చేసిన పున్నారావుని రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పరామర్శించారు. పరామర్శించిన వారిలో గాలి మురళి నాయుడు, రామకృష్ణ నాయుడు, ఘట్టమనేని శంకర నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు మెరిమి వెంకటసుబ్బయ్య, భయ్యా రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



అవకాశం ఉన్న కాపులకు రిజర్వేషన్లు కల్పించకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీరని ద్రోహం చేసింది. ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో వుంది.

– నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## విద్యా వ్యవస్థ నిర్వీర్యం దిశగా జగన్ అడుగులు : యనమల



విద్యా వ్యవస్థలో ప్రథమ స్థానంలో ఉండాల్సిన రాష్ట్రాన్ని జగన్ తన చేతగానితనంతో అథమ స్థాయికి చేర్చారని మాజీ ఆర్థికశాఖ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేవలం దోపిడీ కోసమే విద్యావ్యవస్థలో పథకాలు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని అసర్ నివేదికలో వెల్లడి కావడం సిగ్గుచేటు కాదా? అని ప్రశ్నించారు. నాణ్యమైన విద్యలో 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వలన విద్యార్థుల డ్రాప్ అవుట్స్ పెరగడంతోపాటు, విలీనం పేరుతో 3.50 లక్షల మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు దూరం చేశారని ధ్వజమెత్తారు. పైగా ఉమెన్ స్కూల్ ఎడ్యుకేషన్ లో దేశంలోనే 10వ స్థానంలో ఉన్నామని, పాఠాలు చెప్పే ఉపాధ్యాయులచే మద్యం షాపుల వద్ద ఉంచి మద్యాన్ని అమ్మించిన హీన చరిత్ర జగన్ దేనన్నారు. ఎన్నడూ లేని విధంగా గతేడాది పదవ తరగతి ఫలితాలు 64.02 శాతానికి పడిపోవడం, 3,4,5 తరగతుల విలీనం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడంతో ఈ ఏడాది దాదాపు 3.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి తరలిపోయారని యనమల రామకృష్ణుడు మండిపడ్డారు.

## భూమిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి: పసుపులేటి



పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తనయుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో విస్తృతంగా పర్యటించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కలిపించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల పట్ల సరైన అవగాహన కలిగిన రాంగోపాల్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని ప్రథమ ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పసుపులేటి నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ కాలవ సన్నన్న, కెపి దొడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఇనాయత్ బాషా, బుదూరు తిప్పేస్వామి,భలే శంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కోసం పనులు చేస్తే ఆత్మహత్యలు చేసుకోవాలా జగన్ ?

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు**
**- మానవ వనరుల అభివృద్ధిపై సమీక్ష సమావేశం**



ఏపిలో గ్రామాభివృద్ధి కోసం పనులు చేసిన వారికి, బిల్లులు చెల్లించకపోవడం వల్ల 50 మంది ఆత్మహత్య చేసుకున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నరేగా, నీరు చెట్టు పెండింగ్ బిల్లులకు సంబంధించి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ మానవ వనరుల అభివృద్ధి విభాగం ఛైర్మన్ బి.రామాంజనేయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2018–2019 సంవత్సరానికి సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేసిన వారికి చెల్లించవలసిన పెండింగ్ బకాయిలు హైకోర్టు ఆదేశాలతో ఇప్పటివరకు నరేగా నిధులు 2596.93 కోట్లు కన్వర్జెన్స్ నిధులు 300కోట్లు మొత్తం 2896.93 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ఇంకా పెండింగ్ బకాయిలు క్వాలిటీ కంట్రోల్ క్రింద 11650 పనులకు గాను 178 కోట్లు వసూలు చేశారని, 1,25,273 పనులను 21% చొప్పున 328.87 కోట్లు, 83,189 పనులకు 6.33% చొప్పున 22.26 కోట్లు,ప్రభుత్వం పనులు చేసిన వారి నుండి 529.13 కోట్లు రికవరీ చేసిందని అన్నారు. ఇవి కాకుండా ప్రభుత్వం టిసిఎస్ నుండి ఎన్ఐసి సాఫ్ట్‌వేర్ మార్చిన సందర్భంలో సాంకేతిక లోపం వలన 59 కోట్లు, ఎం బుక్ అయిన పనులు, ఎం బుక్ అయ్యి ఎఫ్‌టిఒ కాని పనులు 100 కోట్లు, కన్వర్జెన్స్ బకాయిలు 75 కోట్లు మొత్తం 763.13 కోట్లు బకాయిలు ప్రభుత్వం నుండి రావాల్సి ఉందని అన్నారు. తక్షణమే క్వాలిటీ కంట్రోల్ 22%, 6.33% మొత్తం 529.13 కోట్లకు సంబంధించి హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున తక్షణమే న్యాయ పోరాటం చేయాలని బి. రామాంజనేయులు తెలిపారు దీనిపై స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం గ్రామాలలో సిమెంట్ రోడ్లు పంచాయతీ భవనాలు అంగన్వాడీ భవనాలు చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు గ్రామీణ పార్కులు పంట గుంటలు వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టామని తెలిపారు. ఈ పనులకు గాను ఆనాడు కేంద్ర ప్రభుత్వం 1845 కోట్లు రాష్ట్రానికి పంపిస్తే ఆ నిధులను దారి మళ్లించి, గ్రామీణాభివృద్ధి కోసం కోసం పనులు చేస్తే, ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులను ఈ సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కల్పించారని మండిపడ్డారు. ఆనాడు తక్షణమే స్పందించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు నరేగా పెండింగ్ బిల్లులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, జాతీయ కార్యాలయంలో నరేగా ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పెండింగ్ బిల్లులపై సమీక్షలు చేస్తూ, అవసరమైన సహకారాన్ని అందిస్తూ, హైకోర్టు సహకారంతో పెండింగ్ బిల్లులు రాబట్టామని అన్నారు.ప్రస్తుతం ఉన్న క్వాలిటీ కంట్రోల్,21 శాతం, 6.33% శాతం సమస్యపై కూడా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి సహకారం అందిస్తామని అచ్చంనాయుడు తెలిపారు.

# ప్రజా రాజధానిపై విషం చిమ్ముతున్న వైసిపి




అమరావతి ఆవిర్భావం నుంచి జగన్ రెడ్డి, వైసీపీనేతలు ప్రజారాజధానిపై విషం చిమ్ముతూనే ఉన్నారని మాజీఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... అమరావతిలో భవనాలు, రోడ్లు లేకపోతే గాల్లో పనిచేస్తున్నారా? జగన్ రెడ్డి ముఖం అమరావతిని అభివృద్ధి చేసే ముఖమేనా సజ్జలా? న్యాయస్థానాల తీర్పులకు, కేంద్రప్రభుత్వ సమాధానాలకు సజ్జల, సాక్షిమీడియా వక్రభాష్యాలు చెబుతోంది. నిజం చెప్పే అలవాటుని, ఆత్మసాక్షితో ఆలోచించడాన్ని సజ్జల మర్చిపోయాడు. అమరావతిపై చేసిన ఆరోపణల్లో ఒక్కదాన్నయినా జగన్ రెడ్డి నిరూపించాడా సజ్జలా? జగన్ రెడ్డి అబద్ధాలు, అవకాశవాద రాజకీయాలకు అమరావతి బలైతే, రాష్ట్రం సర్వనాశనమైంది. ప్రభుత్వ సలహాదారుగా ఉండి, సిగ్గులేకుండా పనికిమాలిన ఆరోపణలు చేస్తూ, ప్రజారాజధాని అమరావతిపై న్యాయస్థానాల తీర్పుల్ని, కేంద్రప్రభుత్వవాదనల్ని తప్పుపడుతూ, సజ్జల రామకృష్ణారెడ్డి, సాక్షిమీడియా అసత్యాలు, అభూతకల్పనలతో విషప్రచారానికి తెరలేపారని టీడీపీ సీనియర్ నేత, మాజీఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ప్రజారాజధాని అమరావతిపై ప్రభుత్వప్రధాన సలహాదారు సజ్జల ఇప్పటికీ అసత్యాలు చెబుతున్నాడు. అసత్యాలు చెప్పడం సాక్షిలో పనిచేసినప్పుడు సజ్జలకు బాగా అలవా టైనట్టుందని అన్నారు.

# అమరావతిపై అబద్ధపు వార్తల ప్రసారం

**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, కేంద్ర మంత్రిత్వ శాఖకు న్యాయవాది గూడపాటి ఫిర్యాదు**

రాజధాని అమరావతి గురించి ఫిబ్రవరి 1న టీవీ 9 లో ప్రసారమైన అబద్దపు వార్తపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, కేంద్ర సమాచార, ప్రసార, మంత్రిత్వ శాఖలకు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు. అమరావతిపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చినట్టు తప్పుడు వార్తలను ఆ టీవీ ప్రసారం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలను ప్రసారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించటమే గాక సాధారణ భయాందోళనను కలిగించడం సుప్రీంకోర్టు పేరును దుర్వినియోగం చేయటం వంటి వాటికి సంబంధించి ఆ వార్తా ఛానల్ ఎడిటర్, యాజమాన్యంపై సుమోటో చర్యలు ప్రారంభించాలని ఆయన కోరారు. రాజధానిని ఎంపిక చేసుకునే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని స్వేచ్ఛ ఇచ్చినట్టుగా ప్రసారం చేసి సర్వోన్నత న్యాయస్థానం పేరును దుర్వినియోగం చేసిందని ఆ లేఖలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) ద్వారా హామీ ఇచ్చిన వాక్, భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు వార్తల ఉచిత ప్రచురణ లేదా ప్రసారాన్ని ప్రోత్సహించే ప్రాథమిక చట్టం, ఐతే ఈ స్వేచ్ఛ సంపూర్ణమైనది కాదని, సహేతుకమైన పరిమితులకు లోబడి ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు


**1977**



ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ వర్ధంతి. ఐదవ రాష్ట్రపతిగా పనిచేశారు. అత్యధికంగా ఆర్డినెన్సులు జారీచేసిన రాష్ట్రపతిగా రికార్డులకెక్కారు.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



మొదటిసారి మంత్రిగా...

1980 అక్టోబర్ 11న మొదటిసారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి సినిమాటోగ్రఫీ, యానిమల్ హస్బెండరీ, లైబ్రరీ, ఆర్కియాలజీ అండ్ ఆర్కీవ్స్ శాఖలు నిర్వహించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

శనివారం, 11 ఫిబ్రవరి 2023




పుట్టినరోజు

ఎన్ టి రామారావు




## వైసిపి మరో దుర్మార్గపు పన్నాగం

అధికారం ఎక్కడ చేయి జారిపోతుందోనన్న భయంతో జగన్ మరో నాటకానికి తెర తీశారు. ప్రతి ఇంట్లో ఆయన ఫోటో ఉండేలా చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందింది. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ఇంటి గుమ్మాలకు స్టిక్కర్లు అతికించి సొంత డబ్బా కొట్టుకోవడానికి జగన్ రెడీ అవుతున్నారు. దీనికోసం పకడ్బందీ పథకానికి రూపకల్పన జరిగింది. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ ఆంధ్రప్రదేశ్ వెలిగిపోతుందని, అభివృద్ధిలో మనమే ముందు ఉన్నామంటూ నమ్మించి ఓటర్లను ఆకర్షించడానికి ముందుగా ఇళ్లను లక్ష్యంగా ఎన్నుకున్నారు. ఈ స్టిక్కర్లు అంటించే కార్యక్రమానికి వలంటీర్లను ముందు పెట్టనున్నారు ఎందుకంటే వలంటీర్లు ముఖాలు అందరికీ సుపరిచితం. అందువల్ల పార్టీ కార్యకర్తలతో పోల్చితే వలంటీర్లకు గ్రామం వార్డుల్లో చొరవ ఎక్కువగా ఉంటుంది. ఒక కుటుంబంలో అందరూ ఒకే పార్టీ ఓటు వేసే అవకాశం ఉండదు. అందువల్ల అటువంటి కుటుంబాల్లో చొచ్చుకొని వెళ్లేందుకు ఆయుధంగా వలంటీర్లను ఎంపిక చేసుకున్నారు. వీరికి అండగా పార్టీ స్థాయిలో కొత్తగా నియమించిన గృహ సారథులు ఈ దుర్మార్గపు ప్రణాళికకు నాయకత్వం వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా జయప్రదం చేయాలని వైసిపి ఇప్పటికే శ్రేణులకు ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. సచివాలయంలోకి వెళ్తుంటే వైసీపీ కార్యాలయాల్లోకి వెళుతున్నట్టు ఉందని, ఇప్పటికే గ్రామస్తులు నిరసన ధ్వనులు వినిపిస్తున్నారు. స్టిక్కర్ల కార్యక్రమం ప్రారంభమైతే రాష్ట్రంలో అన్ని ఇళ్లల్లో తన భజన జరుగుతుందనేది జగన్ భ్రమ. ప్రభుత్వ కార్యాలయాల్లో మాదిరిగా ప్రతి ఇంట్లో జగన్ బొమ్మలు కొలువ తీరుతాయనేది వైసిపి వ్యూహం. ఇప్పటికే రాష్ట్రంలో సచివాలయం భవనాలు, స్కూల్ భవనాలు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ కార్యాలయాలు, చివరకు చెత్త వాహనాలు దేనిని వదలకుండా వైసిపి రంగులు పూస్తున్నారు. ఇప్పుడు మరో ముందడుగు వేసి ఈ స్టిక్కర్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. దీనికోసం ప్రభుత్వ పథకాలు పొందే వారితో పాటు ఆధార్ వంటి అవసరాల కోసం వలంటీర్లపై ఆధారపడే ప్రతి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అధికార పార్టీ నేరుగా రంగంలో దిగే దృష్ట పన్నాగాన్ని రూపొందించారు. ఈ భజన కార్యక్రమం చాలా ప్రాంతాల్లో వలంటీర్లను ఇబ్బంది పెడుతోంది. రాష్ట్ర ఆదాయం మొత్తాన్ని ఏదో ఒక రూపంలో బటన్ల రూపంలో పందారం చేస్తున్న తనను జనం వదులుకోరన్న భరోసా జగన్‌కు ఉన్నట్టుంది. దీనిపై పార్టీ శ్రేణులు సైతం చెవులు కోరుక్కుంటున్నాయి. అభివృద్ధి గురించి ఎవరు పట్టించుకోరు, తమ కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆదాయ ప్రయోజనాలనే చూస్తారని అ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అటువంటి భావన ఉన్న వారంతా ఓట్లు వేస్తే చాలని ఆ పార్టీ నమ్ముతుంది. కానీ ప్రభుత్వం అర్థం, పర్థం లేని నిర్ణయాలు వల్ల నష్టపోతున్న వర్గాల విషయం మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదు. బటన్ నొక్కుడు కార్యక్రమం తమకు మళ్ళీ అధికారం కట్టబెడుతుందని వైసిపి నమ్మకం.

# ఉద్యోగస్తులు - పస్తులు




**జి వి రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులు, పెన్షనర్ లు దయనీయ పరిస్థితిలో వున్నారు. రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కుల కోసం కూడా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయలేక వినతి పత్రాలు సమర్పించటం వారి పరిస్థితికి దర్పణం పడుతుంది. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వేతనాలు కోసం వినతి పత్రం సమర్పించటం కంటే దయనీయ పరిస్తితి ఏముంటుంది? అదేవిధంగా తమకు వేతనాలు అందటం లేదని ఉద్యోగ సంఘం నాయకులు ఏకంగా రాష్ట్ర గవర్నరు ను కలిసి విన్నవించారు. ప్రభుత్వానికి అంతకంటే తలవంపులు ఇంకేముంటుంది? ఈ మూడు సంవత్సరాలలో ఉద్యోగులకు అన్ని రకాల బకాయిలు కలిపి దాదాపు రూ.25వేల కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి వుంది. వివిధ రకాలైన పన్నులు, రుణాల రూపంలో జనవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపు రూ.20 వేల కోట్లు జమ అయినా, ఫిబ్రవరి నెల రెండవ వారానికి కనీసం 20 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు అందించలేదు. ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించాలనే నిబంధన వుంది. ఒకవేళ 1వ తేదీన సెలవు వుంటే అంతకు ముందు పనిదినమే వేతనం చెల్లించాలి. గత పన్నెండు నెలలుగా 1 నుంచి 24 వ తేదీల మధ్యనే ఉద్యోగులు వేతనాలు అందుకుంటున్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల వేతనాలు, అభివృద్ధి, సంక్షేమం కంటే, ప్రభుత్వానికి ఎడాపెడా అప్పులు తీసుకోవడమే ప్రాధాన్యంగా మారింది. పండుగలు, శుభకార్యాలతో నిమిత్తం లేకుండా 24 గంటలో విధి నిర్వహణలో వుండే పోలీసు శాఖ పరిస్థితి భవిష్యత్ లో దారుణంగా వుండే అవకాశం వుంది. వారంతా వారి వారి పీఫ్ ఖాతాలను ఒకసారి చెక్ చేసుకోవటం మంచిది. ఉద్యోగుల నుంచి మినహాయించి టి డి ఎస్ సొమ్ము కేంద్రానికి జమచేయటం లేదు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం తన వాటా సొమ్ము జమ చేయటం లేదు. పోలీసు శాఖ ఉద్యోగులకు భవిష్యత్లో పే స్లీప్ లకు బదులు 3 సంవత్సరాల కాలపరిమితి తో బాండ్‌లు జారీ చేసే ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నట్టు సమాచారం. మూడేళ్ల తర్వాత వచ్చే డబ్బు కోసం ఇప్పుడు ఉద్యోగం చేయాల్సిన పరిస్థితి అన్నమాట. వారికి రోజు గడిచేదెట్టా? ఉద్యోగులు ప్రతినెలా ఇంటి అద్దె, రుణ వాయిదాలు, విద్య, వైద్యంల కోసం అయ్యే వ్యయం, రోజువారీ అవసరాలు వీటన్నింటి నుంచి ఏ విధంగా గట్టెక్కాలో అర్థం కాని పరిస్థితి. పేరుకే ప్రభుత్వ ఉద్యోగం అయినా పస్తులు ఉండాల్సిన పరిస్థితి అన్నట్టుగా వారి పరిస్థితి తయారయింది. జగన్ రెడ్డి ఎంతో ఇష్టపడి నియమించుకున్న వాలంటీర్ లకు సైతం వేతనాలు అందటం లేదు. అభివృద్ధి, సంక్షేమం అంటూ డబ్బా కొట్టుకునే ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో నోరెత్తి మాట్లాడలేని పరిస్థితి. ఆర్థికమంత్రి బుగ్గన కట్టుకథలు, పిట్టకథలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికీ వరకు ఉద్యోగుల వేతనాలపై ప్రభుత్వం రకరకాల కారణాలు చెబుతూ వస్తున్నది. ఇక ముందుముందు ప్రభుత్వానికి చెప్పటానికి కారణాలు కూడా దొరికే పరిస్థితి లేదు. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఈ విధమైన పరిస్థితి కానరాదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే శ్రీలంక కంటే దారుణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారే

చైతన్యరథం



https://www.telugudesam.org/

జగన్ నిరంకుశ పాలనకు అంతిమ ఘడియలు సమీపించాయి. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గెలవడం ఖాయం. అప్పుడే ప్రజలకు సుఖ శాంతులు లభిస్తాయి.

– బొండా ఉమా, మాజీ ఎమ్మెల్యే

## జనాన్ని చూస్తే జగన్‌కి భయం!




ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న) మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రను జగన్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తుందని, చట్ట విరుద్ధమైన ఆంక్షలు పెట్టి అప్రజా సొమ్మంగా అణచివేత కార్యక్రమాలు చేస్తుందని విమర్శించారు. లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున పాల్గొని వారి సమస్యలను లోకేష్‌కి వివరిస్తూ, సంఘీభావం తెలుపుతున్నారని, అది చూసి ఓర్వలేక జగన్, సజ్జల రెడ్డి, రాజేంద్రనాథ్ రెడ్డి, కొల్లి రఘురామిరెడ్డి, విశ్రాంతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, గంగిరెడ్లు అనేక రకాల కుట్రలు, కుయుక్తులు పన్ని ఎలాగైనా పాదయాత్రను ఆపడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారన్నారు. జనాన్ని చూస్తే జగన్‌కి భయం, అదే జనాన్ని చూస్తే లోకేష్‌కు ఉత్సాహం. ఆ ఉత్సాహంతో లోకేష్ పాదయాత్ర ముందుకు సాగుతుందన్నారు. లోకేష్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడానికి మైకు పర్మిషన్ ఇవ్వకపోవడం, స్టేజి పర్మిషన్ ఇవ్వకపోవడం చూస్తుంటే జగన్ ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడో అర్థమవుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ప్రజల వద్దకు వెళ్లి, వారి సమస్యలు తెలుసుకుంటూ, వారికి ధైర్యం చెప్పడం రాజ్యాంగం కల్పించిన హక్కు. దానిని కాదనడం, అడ్డుకోవడం చట్ట విరుద్ధమన్నారు. జగన్ సహకరిస్తే లోకేష్ పాదయాత్ర అవుతుంది, లేకపోతే ప్రభుత్వంపై దండయాత్రగా మారుతుందని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించిన వారు ఎంత పెద్ద ఉద్యోగి అయినా న్యాయస్థానంలో దోషిగా నిలబడాలి అనే సంగతి గుర్తుంచుకోవాలన్నారు.

# లోకేశ్ పాదయాత్రను అడ్డుకునేందుకు పోలీసులపై ఒత్తిళ్లు సిగ్గుచేటు



లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవాలని క్రింది స్థాయి పోలీసు అధికారులపై ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని, ప్రభుత్వ ఒత్తిడి వల్లే గుండెపోటుతో కానిస్టేబుల్ రమేష్ చనిపోయాడని టీడీపీ నేతలు అన్నారు. నిన్న లోకేశ్ పాదయాత్ర విధి నిర్వహణలో గుండెపోటుతో చనిపోయిన చిత్తూరు జిల్లా హెడ్ కానిస్టేబుల్ రమేష్ చిత్రపటానికి టీడీపీ జాతీయ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నక్కా ఆనంద్ బాబు, బొండా ఉమామహేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధులు గురజాల మాల్యాద్రి, నజీర్ అహ్మద్, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి అనురాధ తదితర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవాలని డీఐజీ కొల్లి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో

**ప్రభుత్వ ఒత్తిడి వల్లే కానిస్టేబుల్ రమేష్ మృతి**

**మృతుని కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి**

తీసుకున్న నిర్ణయం ప్రకారం క్రింది స్థాయి అధికారులపై ప్రభుత్వం ఒత్తిడి తెస్తోంది. ప్రభుత్వ ఒత్తిళ్ల వల్లే నిన్న లోకేశ్ పాదయాత్ర విధి నిర్వహణలో చిత్తూరు జిల్లా హెడ్ కానిస్టేబుల్ రమేష్ చనిపోయాడు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించి మృతుని కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ప్రభుత్వం క్రింది స్థాయి పోలీసు అధికారుల ఆర్థిక ఇబ్బందులు పట్టించుకోవటం లేదు. సకాలంలో జీతాలివ్వకపోగా వారికి రావాల్సిన జీపీఎఫ్, పీఎఫ్‌లు కూడా ఇవ్వటం లేదు. సరెండర్ లీవ్, అడిషనల్ సరెండర్ లీవ్ ఇవ్వకపోవటం ప్రభుత్వ దివాళా కోరుతనానికి నిదర్శనం. నిన్న కానిస్టేబుల్ రమేష్ మరణం, మొన్న నిరాశ, నిస్పృహ,ఆర్థిక ఇబ్బందులతో సీఎంపై అక్కసు వెల్లగక్కిన జగ్గయ్య పేట కానిస్టేబుల్ తన్నీరు వెంకటేశ్వరరావు ఉదంతాలను పోలీసులు తీవ్రంగా పరిగణించి క్రింది స్థాయి అధికారులకు న్యాయం చేయాలి. ఒక్క తన్నీరు వెంకటేశ్వరరావుని అరెస్టు చేసినంత మాత్రాన వైసీపీ ప్రభుత్వంపై పోలీసుల్లో ఉన్న ఫ్రెస్టేషన్‌ని అణచివేయలేరు. వారికి రావాల్సిన ఆర్థిక రాయితీలు వెంటనే చెల్లించి ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలి. డీజీపీ, సీనియర్ అధికారులు క్రింది స్థాయి ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలి. విధి నిర్వహణలో ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వర్ల రామయ్య అన్నారు.

## మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారమివ్వాలి

**- మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్**

అరకు నియోజకవర్గం పెదబయలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పెద్దాపురం పరిధిలో రాగంపేటలో సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీ ప్రమాదంలో ఐదు గురు మరణించిన వారి కుటుంబానికి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు తైసభ త్రినాథ్,అరకు అసెంబ్లీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్ని,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణం రావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సల్లంగి రవి కుమార్, కిముడు మహేశ్వరీ, కటారి బాలం నాయుడు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,వార్డు మెంబర్ కిముడు తిరుపతి రావు,టీడీపి నాయకులు వెంకటరమణ, రాజారావు,యువ నాయకులు మండి కిషోర్ కుమార్, నాగేంద్ర, త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగున పోలీసుల అడ్డంకులు

యువగళం పాదయాత్ర జీడీ నెల్లూరులో రెండో రోజు జరుగుతోంది. ప్రజలు పెద్దఎత్తున బ్రహ్మరథం పడుతున్నారని, పోలీసులను అడ్డుపెట్టుకుని పాదయాత్రను ఆపేందుకు అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నారని టిడిపి నాయకులు చిట్టిబాబు, నరసింహయాదవ్, జయరాం నాయుడు ఆరోపించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కాపుకండ్రిగ గ్రామం, యువగళం క్యాంపు సైట్ నుంచి విలేకర్లతో మాట్లాడుతూ సంసిరెడ్డిపల్లిలో మా మైకును పోలీసులు దొంగతనం చేశారు. అడ్డగోలుగా వ్యవహరించారని విమర్శించారు. సైకో ముఖ్యమంత్రి పాదయాత్రను చూసి భయపడుతున్నారు. నేను, అచ్చెన్నాయుడు మాట్లాడుతున్నట్టు ఎడిటింగ్ ఆడియో తయారుచేసి, వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని, దీనిపై నేను పోలీసులకు ఫిర్యాదు చేశా. చట్టబద్ధమైన చర్యలకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వైసీపీది దొంగ ప్రభుత్వం, ఇలాంటి చర్యలు వాళ్లకు వెన్నతో పెట్టిన విద్య అని, పోలీసు అధికారులు కొంతమంది వైసీపీ వాళ్లకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, స్టూల్ కూడా లాక్కుంటున్నారని, దీనికి అంతకంతకు రెట్టింపు చెల్లిస్తామని, పాదయాత్ర జీడీ నెల్లూరులో 200కిలోమీటర్లు పూర్తిచేసుకుంటుందని వెల్లడించారు.

**నరసింహయాదవ్:** ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలిస్తానని ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యాన్ని నేడు తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తున్నారని, చిత్తూరు ఎస్పీ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రవర్తిస్తున్నారని నరసింహయాదవ్ చెప్పారు. పాదయాత్రలో ఏవిధంగా అడ్డంకులు సృష్టించాలో ఎస్పీ తన సిబ్బందికి ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇస్తున్నాడని, ఐఏఎస్, ఐపీఎస్‌లు జగన్ రెడ్డికోసం హైకోర్టు బోనులో నిలబడాల్సిన పరిస్థితులు వచ్చాయని, వాళ్లకు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. వ్యక్తుల ప్రయోజనాల కోసం సమాజం ప్రయోజనాలను దెబ్బతీయడం అన్యాయం. వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరిస్తున్నాం, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసి, ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. అన్ని వర్గాల ప్రజలు, సిబ్బందిని ప్రభుత్వం అన్ని విధాలా వేధిస్తోంది, ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతోంది. యువగళం గొంతు నొక్కే ప్రభుత్వం నేడు యువతకు ఇచ్చిన మాట ఎందుకు తప్పిందో సమాధానం చెప్పాలి. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించాలి, చట్టాన్ని ఉల్లంఘిస్తే, మీరే మూల్యం చెల్లించుకోకతప్పదన్నారు. యువగళం పాదయాత్రకు అనుమతులివ్వడానికి ఆలస్యం ఎందుకు చేస్తున్నారు? అడ్డగోలు ప్రశ్నలు పోలీసులు ఎందుకు అడుగుతున్నారు? యువగళం సజావుగా సాగుతుంటే, మా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు?



**జయరాం నాయుడు:** పోలీసులను అడ్డుపెట్టి పాదయాత్రను ఆపాలని చూస్తే జగన్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, జగన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశారని, దాదాపు 9లక్షల కోట్ల అప్పులు చేశారని జయరాం నాయుడు ఆరోపించారు. వైసీపీ పాలనలో కిలోమీటర్ సిమెంట్ రోడ్డు వేయలేదు, ఒక్క కాలనీ కూడా కట్టలేదు, జగన్‌కు కూల్చడం, నాశనం చేయడం తప్ప, నిర్మించడం తెలియదన్నారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. 2024లో వైసీపీకి ప్రజలు చరమగీతం పాడతారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు, రాష్ట్ర ప్రజలు యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలి. మా పాదయాత్రలో జనం లేరని భావించిన ప్రభుత్వం, వేలాది పోలీసులను, ఇంటెలిజెన్స్ పోలీసులను, డ్రోన్లను ఎందుకు వాడుతుందో ప్రజలు ఆలోచించాలి. పాదయాత్రపై కొడాలి నాని పిచ్చిపిచ్చిగా వాగుతున్నాడు, త్వరలో వాడు తనకు జండూబామ్ రాసుకుని పడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నాం.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాజకీయ అవసరాల కోసం జనాకర్షక విధానాల వెంట పరిగెడుతూ విపరీతంగా అప్పుల చేస్తున్న రాష్ట్రాలు భవిష్యత్తులో చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

– నరేంద్రమోదీ, ప్రధానమంత్రి



# నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్వి-డి2



భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో) శుక్రవారం మరో కొత్త మైలురాయిని దాటింది. ఎస్ఎస్ఎల్వి-డి2 అనే కొత్త రాకెట్ ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ప్రయోగించిన కొద్దిసేపటికే మూడు ఉపగ్రహాలను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి మూడు మినీ, మైక్రో, నానో ఉపగ్రహాలతో ఉదయం 9:18 గంటలకు రాకెట్ ఆకాశంలోకి దూసుకెళ్లింది. దాని 15 నిమిషాల వాహకం భూమి చుట్టూ 450 కిమీ వృత్తాకార కక్ష్యలో వాటిని ఉంచింది. 334 కిలోల బరువుండే 3 ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లాయి. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఎస్ఎస్ఎల్వీ డీ 2 రాకెట్ మూడు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. ఈ ఉపగ్రహ ప్రయోగం శుక్రవారం తెల్లవారుజామున 2.48 గంటలకు కౌంట్ డౌన్ ప్రక్రియ మొదలైంది. 6.30 గంటలపాటు సాగిన తర్వాత 9.18 గంటలకు షార్ లోని తొలి ప్రయోగ వేదిక ఎస్ఎస్ఎల్ వీ-డీ2 నింగిలోకి దూసుకెళ్లింది. మన దేశ విద్యార్థులను రూపొందించిన 8.7కిలోల బరువైన ఆజాదీ శాట్-02 ఉపగ్రహం, అమెరికాలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువున్న జానుస్-01 ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపారు. కిడ్జ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఆజాదీ శాట్-2ను రూపొందించారు. ఆజాదీతో పాటు ఇస్రో రూపొందించిన 156.3 కిలోల బరువైన భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్-07, అమెరికాలోని అంటారిస్ సంస్థకు చెందిన 11.5 కిలోల బరువున్న జానుస్-01 ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపారు. రాకెట్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ సూళ్లూరుపేట చెంగాళమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గతేడాది ఆగస్టు 7న ప్రయోగించిన ఎస్-ఎస్ఎల్వీ తొలి రాకెట్ చివరి నిమిషంలో ఉపగ్రహాల నుంచి సంకేతాలు అందక పోవడంతో విఫలమైంది. ఎస్ఎస్ఎల్వి-డి 2: స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వి ) అనేది ఇస్రో యొక్క అతి చిన్న ప్రయోగ వాహనం. ఎస్ఎస్ఎల్వి-డి, 2 ఉపగ్రహాలను ఈ ఓఎస్ -07 (భూమి పరిశీలన ఉపగ్రహం-07), జానస్-1 మరియు అజాది శాట్ -2లను 450.7 కిలోమీటర్ల కక్ష్యలో ఉంచడానికి ఉద్దేశించబడింది.

## పంజాబ్ సరిహద్దు నుంచి డ్రగ్స్ స్వాధీనం

పంజాబ్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ డ్రోన్ జారవిడిచిన ఆయుధాలు, మాదకద్రవ్యాల నిల్వను సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు ఒక అధికారి తెలిపారు. రాష్ట్రంలోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లోని సరిహద్దు పోస్ట్ 'ఎండబ్ల్యు ఉత్తర్' ప్రాంతంలో గురు, శుక్రవారం మధ్య రాత్రి భారత భూభాగంలోకి వచ్చిన డ్రోన్‌పై సైనికులు కాల్పులు జరిపారని పీటీఐ తెలిపింది. అనంతరం బీఎస్ఎఫ్ సిబ్బంది సోదాలు నిర్వహించగా, డ్రోన్ ద్వారా జారవిడిచిన సుమారు మూడు కిలోల హెరాయిన్, ఒక చైనీస్ పిస్టల్, ఐదు బుల్లెట్లు, మ్యాగ జైన్‌తో కూడిన ప్యాకెట్ లభించిందని బిఎస్ఎఫ్ ప్రతినిధి తెలిపారు. ఇప్పటి వరకు డ్రోన్‌ను స్వాధీనం చేసుకో లేదని సీనియర్ అధికారి ఒకరు తెలి పారు. అంతకుముందు జనవరి 18న పంజాబ్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్థాన్ డ్రోన్ జారవిడిచిన ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని బీఎస్ఎఫ్ స్వాధీనం చేసుకుంది.

## 12 ఏళ్లలో పౌరసత్వాన్ని వదులుకున్న వారి సంఖ్య 16 లక్షలు

2011 నుంచి 16 వేల మంది పైగా ప్రజలు భారతీయ పౌరసత్వం పొందారని విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ రాజ్యసభకు తెలిపారు. రాజ్యసభలో ప్రభుత్వం అందించిన సమాచారం ప్రకారం, 2011 నుంచి ఇప్పటి వరకు 16 లక్షల మంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నా రని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి 2018 లో 1,34,561 కాగా, 2019లో 1,44,017 మంది, 2020లో 85,256 మం ది, 2021లో 1,63,370 మంది పౌరసత్వాన్ని వదులుకు న్నారు. గత ఏడాది 2,25,620 మంది సహా 2011 నుంచి 16 లక్షల మందికి పైగా భారతీ యులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు.

## రెండు 'వందేభారత్' లను ప్రారంభించిన మోదీ



ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ (సీఎస్ఎంటీ) నుంచి రెండు వందేభారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫ్లాగ్ ఆఫ్ చేశారు. దావూదీ బోహ్రా కమ్యూనిటీకి చెందిన విద్యా సంస్థ కొత్త క్యాంపస్‌తో పాటు రెండు ఎలివేటెడ్ రోడ్లు కారిడార్లు, వెహికల్ అండర్‌పాస్‌ను ప్రారంభించారు. ముంబై-సోలాపూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దేశ వాణిజ్య రాజధాని, ప్రధాన టెక్స్‌టైల్ నగరం మధ్య 455 కిలోమీటర్ల దూరాన్ని 6 గంటల 30 నిమిషాల్లో కవర్ చేస్తుంది. ఈరైలు వల్ల దాదాపు గంట ఆదా అవుతుంది. ముంబై-సాయినగర్ షిర్డీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ 343 కిలోమీటర్ల ప్రయాణాన్ని భారతదేశంలోని అత్యంత ఆదరణ పొందిన దేవాలయ పట్టణాల్లో ఒకటి అలాగే నాసిక్, త్రయం బకేశ్వర్, శని సింగనాపూర్‌లోని ఇతర పుణ్యక్షేత్రాలకు చేరుకోవ డానికి 5 గంటల 25 నిమిషాల సమయం పడుతుంది, దీని వల్ల దాదాపు రెండు గంటల ప్రయాణం తగ్గుతుంది. దీనితో, ముంబై నుండి నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య మూడుకు పెరిగింది. మహారాష్ట్ర కూడా రెండు అంతర్రాష్ట్ర వందే భారత్ సేవలను కలిగి ఉన్న మొదటి రాష్ట్రం.

## ఇద్దరు హైకోర్టు జడ్జీలకు పదోన్నతి

ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తు లు శుక్రవారం నాడు సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. దీంతో సుప్రీం కోర్టు మొత్తం న్యాయమూర్తుల సంఖ్య గరిష్టంగా 34కి చేరుకుంది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు ట్వీట్ చేశారు. అలహా బాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాజేష్ బిందాల్, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్‌లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి ఉత్తర్వులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీచేశారని మంత్రి ట్వీట్‌లో పేర్కొన్నారు, వీరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం గత నెలలో సిఫారసు చేసింది. గత వారం సుప్రీంకోర్టులో ఐదుగురు న్యాయమూర్తులు నియమితులయ్యారు.

## వాలెంటైన్స్ డే 'ఆవు కౌగిలింత' పిలుపుపై ఉద్ధవ్ ఎద్దేవా

ప్రధాని నరేంద్ర మోదీకి బిలియనీర్ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 'పవిత్ర ఆవు' అని శివసేన (యుబిటి) విరుచుకు పడింది. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 'కౌ హగ్ డే' కార్యక్రమాన్ని వెక్కిరిస్తూ, ఈ మేరకు శివసేన (ఉద్ధవ్) శుక్రవారం విరుచుకుపడింది. "సానుకూల శక్తిని" వ్యాప్తి చేయడానికి, సామూహిక ఆనందాన్ని ప్రోత్సహించడానికి వాలె ంటైన్స్ డేని 'కౌ హగ్ డే'గా జరుపు కోవాలని భారత జంతు సంక్షేమ బోర్డు ప్రజలకు సలహా ఇచ్చింది. ఈ చర్యకు కొంతమంది భారతీయ జనతా పార్టీ నాయకుల మద్దతు లభించింది. ఇందుపై సోషల్ మీడియాల అనేక మీమ్స్ అపహాస్యం చేస్తున్నాయి.

## సాంకేతిక లోపంతో విమానం 13 గంటల ఆలస్యం

ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో దుబాయ్ వెళ్లే 170 మంది ప్రయాణి కులు ఇక్కడి విమానాశ్రయంలో సాంకేతిక లోపం కారణంగా 13 గంట లు ఆలస్యమై తీవ్ర ఇబ్బందులు పడ్డా రు. గురువారం మధ్యాహ్నం 3 గంటల కు దుబాయ్‌కి బయలు దేరాల్సిన విమానం ఎట్టకేలకు శుక్రవారం తెల్లవారుజామున 4 గంటలకు బయలు దేరింది. టాటా గ్రూప్ యాజ మాన్యంలోని ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఒక ప్రకటనలో, లాంజ్ సౌక ర్యం సహా ప్రత్యేక అవసరాలు ఉన్న 50 మంది ప్రయాణికులకు సహాయం అందించిందని తెలిపింది. అయితే, మిగిలిన 120 మంది ప్రయాణికులను విమానాశ్రయ టెర్మినల్ భవనంలో ఉం చినట్లు ఎయిర్ లైన్ వర్గాలు తెలిపాయి. విమానం కోసం మొత్తం 170 మంది ప్రయాణికులు బుక్ చేసుకున్నారు. విశే షమేమిటంటే టాటా గ్రూప్ నగరంలో నాలుగు లగ్జరీహోటళ్లు నిర్వహిస్తోంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

సిరియాలో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్న సమయంలో చిన్నారి ఏడుపు వినిపించింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది నెమ్మదిగా మట్టిని, రాళ్లను తొలగించి ఆ పసికందును సురక్షితంగా బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పాప క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.



## కాశ్మీర్‌పై భారత వ్యతిరేక వాక్చాతుర్యం, ఖలిస్థాన్ అనుకూల తీవ్రవాదంపై సమీక్ష

లండన్: తీవ్రవాదాన్ని నిరోధించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కీమ్‌పై సమీక్ష దేశానికి "ప్రాథమిక ముప్పు"గా ఉన్న ఇస్లామిస్ట్ తీవ్రవాదాన్ని పరిష్కరించడానికి మెరుగుదల కోసం సిఫార్సులు చేసింది. కశ్మీర్‌పై బ్రిటన్ ముస్లింల్లో ఏర్పడిన వ్యతిరేక ధోరణులను సమూలంగా మార్చడం వంటి ఇతర ఆందోళనలను కూడా సమావేశం చర్చించింది. విషపూరిత ఖలిస్థాన్ అనుకూల తీవ్రవాదంపై కూడా సమావేశం హెచ్చరించింది. ఈ వారం ప్రచురించిన ప్రభుత్వ తీవ్రవాద వ్యతిరేక ముందస్తు జోక్యాన్ని నిరోధించే వ్యూహంపై సమీక్షను ప్రచురించారు. ఇది "ప్రత్యేకించి కశ్మీర్ అంశం చుట్టూ భారత వ్యతిరేక సెంటిమెంట్‌ను రెచ్చగొట్టే" విషయానికి వస్తే పాకిస్తాన్ నుంచి వచ్చే వాక్చాతుర్యం బ్రిటన్‌లోని ముస్లిం వర్గాలపై ప్రభావం చూపుతోందని హెచ్చరించింది. బ్రిటన్‌లో పనిచేస్తున్న కొద్ది సంఖ్యలో ఖలిస్థాన్ అనుకూల గ్రూపులు ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాల పట్ల తీవ్ర అభ్యంతరం చెప్పింది. "బ్రిటన్ తీవ్రవాద గ్రూపుల సాక్ష్యాలు చూశాను. అలాగే బ్రిటిషర్ల ఫాలోయింగ్ ఉన్న ఒక పాకిస్థానీ మత గురువు, కశ్మీర్‌లో హింసను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. కశ్మీర్‌కు సంబంధించిన ఫ్లాష్ పాయింట్ల ఆసక్తిని గణనీయంగా పెంచడానికి దారితీస్తుందని నిరూపించే సాక్ష్యాలు కూడా చూశానని ఇస్లాంవాదులు చెబుతున్నట్లుగా సమీక్షలో పేర్కొన్నారు. ఇక ఖలిస్థాన్‌వాదుల విషయానికొస్తే, బ్రిటన్ సిక్కు సంఘాల నుంచి ఉద్భవిస్తున్న ఖలిస్థాన్ అనుకూల తీవ్రవాదాన్ని నిరోధించవలసిన అవసరాన్ని కూడా గుర్తుంచుకోవాలని, బ్రిటన్‌లో పనిచేస్తున్న ఖలిస్థాన్ అనుకూల గ్రూపులు చిన్న సంఖ్యలో ఉన్నా తప్పుడు కథనం ప్రచారమైందని, సిక్కులను పీడించడానికి భారత్‌లోని తన ఖలిస్థాన్ మిత్రులతో కుమ్మక్కవుతోందని సమీక్ష అభిప్రాయపడింది. ఇటువంటి గ్రూపుల కథనాలు భారత్‌లోని ఖలిస్థాన్ అనుకూల ఉద్యమానికి హింసామార్గాన్ని సూచిస్తాయని, వీటివల్ల ప్రస్తుతం ముప్పు పెద్దగా లేనప్పటికీ పోనుపోను ఈ విష ప్రచారాల ప్రభావం కచ్చితంగా ఉంటుందని సమీక్ష పేర్కొంది. అందువల్ల ఇటువంటి గ్రూపులను అణచివేయడం మినహా మరో మార్గం లేదని సమీక్షలో పేర్కొన్నారు.

## ఇది కచ్చితంగా 'బెలూన్ గూడచర్యమే': అమెరికా

వాషింగ్టన్: అమెరికా గగనతలంపై కనిపించిన చైనీస్ బెలూన్ నిస్సందేహంగా గూఢచర్యానికి సంబంధించినదేనని అమెరికా అభిప్రాయపడుతోంది. అమెరికా గూఢచారి విమానాల నుంచి తీసిన చిత్రాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయని అమెరికా అధికారి తెలిపారు. అధిక ఎత్తులో ఉన్న యు 2ల ద్వారా తీసిన వివరణాత్మక చిత్రాలు బెలూన్ పేలోడ్ పరికరాలు "స్పష్టంగా గూఢచార నిఘా కోసం, పరికరాల ఆన్‌బోర్డ్ వాతావరణ బెలూన్‌లకు విరుద్ధంగా ఉన్నాయని" చూపించాయని సీనియర్ స్టేట్ డిపార్ట్‌మెంట్ అధికారి తెలిపారు. "కమ్యూనికేషన్‌లను సేకరించడం మరియు జియో-లొకేటింగ్ చేయగల సామర్థ్యం ఉన్న శ్రేణిని చేర్చడానికి ఇది బహుళ యాంటెన్నాలను కలిగి ఉంది" అని అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. చైనా బెలూన్లపై ప్రస్తుతం జపాన్ విశ్లేషిస్తోంది. నాటో ఆందోళనలో చేరడంతో చైనా బెలూన్ 'ఫ్లీట్' ప్రపంచవ్యాప్తంగా ఉందని అమెరికా పేర్కొంది. గత శనివారం చైనా స్పై బెలూన్‌ను అమెరికా కూల్చేసి దానిలోని అవశేషాలను పరిశీలిస్తోంది. ఈ ఘటన పర్యవసానం బీజింగ్‌లో అమెరికా విదేశాంగ మంత్రి జరపవలసిన పర్యటన రద్దయింది. బెలూన్‌ను పరిశీలించే పనిలో ఉన్న ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అధికారి గురువారం మాట్లాడుతూ, బెలూన్ పేలోడ్‌లో గూఢచర్యం, పవర్ ఎలక్ట్రానిక్స్‌లో "చాలా చిన్న" భాగాన్ని మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు, దీన్ని వర్జీనియాలోని క్వాంటికోలోని ఎఫ్‌బిఐ ప్రయోగశాలల్లో పరిశీలిస్తున్నారు. బెలూన్ ఆపరేషన్‌తో ముడిపడి ఉన్న చైనీస్ సంస్థలపై చర్య తీసుకోవడాన్ని అమెరికా పరిశీలిస్తోందని, ఆ సంస్థలపై ఆంక్షలు విధించే అవకాశాలున్నాయని ఆ అధికారి చెప్పారు.



అమెరికాలో కనిపించిన చైనాకు చెందిన నిఘా బెలూన్

## బతుకు పోరాటంలో ఆశలు గల్లంతు

### 16 వేలకు చేరిన భూకంప మరణాలు

అంకారా: గత సోమవారం టర్కీ, సిరియాల్లో సంభవించిన భూకంపం వల్ల మరణించిన వారి సంఖ్య గురువారం నాటికి 16 వేలకు చేరుకుంది, సహాయక కార్యక్రమాల్లో నెలకొన్న నిస్సహాయత, నిరుత్సాహం వల్ల సాయం అందాలంటే ఎంతో సమయం పడుతోంది. శిథిలాల కింద ఎవరైనా సజీవులై ఉండివుంటారనే ఆశలు రోజురోజుకూ సన్నగిల్లుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే (గురువారానికి) విపత్తు సంభవించి నాలుగురోజులైంది. ఇన్ని రోజుల పాటు ఆహారం నీరు లేకుండా శిథిలాల కింద ప్రాణాలతో ఉండడం అసాధ్యమనే భావన అధికారుల్లో సర్వత్రా వ్యాపించి ఉన్నది. వచ్చే మే 14న జరగాల్సిన ఎన్నికలను నిర్వహించడానికి ఈ విపత్తు 'చాలా తీవ్రమైన ఇబ్బందులు' కలిగిస్తోందని టర్కీ అధికారి ఒకరు తెలిపారు. ఫలితంగా తన రెండు దశాబ్దాల అధికారంలో అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ కష్టతరమైన సవాలును ఎదుర్కొంటారని భావిస్తున్నారు.గురువారం ఉదయానికి టర్కీలో మరణాల సంఖ్య 12,873కి పెరిగింది. దాదాపు 12 సంవత్సరాల అంతర్యుద్ధంతో ఇప్పటికే నాశనమైన సిరియాలో, తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న వాయువ్య ప్రాంతంలో ప్రభుత్వ, రెస్క్యూ సర్వీస్ ప్రకారం మూడువేల మందికి పైగా మరణించారు.



## మరిన్ని ఆయుధాలు అవసరం: ఈయూ పార్లమెంట్‌లో జెలెన్స్కీ

బ్రస్సెల్స్: రష్యా జరుపుతున్న యుద్ధంలో తమకు మరిన్ని ఆయుధాలు, సైనిక సాయం అవసరమని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమర్ జెలెన్స్కీ ఐరోపా సమాజాన్ని (ఈయూ) కోరారు. గురువారం ఆయన యూరోపియన్ పార్లమెంట్‌నుద్దేశించి ప్రసంగించారు, ఆయన ప్రసంగించడానికి ముందు యూరోపియన్ చట్టసభ సభ్యులు నిలబడి హర్షధ్వానాల మధ్య ప్రశంసలు అందుకున్నారు. తన ప్రసంగం తర్వాత ఈయూ జెండాను పట్టుకున్నారు. తరువాత ఉక్రెయిన్ జాతీయ గీతం, యూరోపియన్ గీతం "ఓడ్ టు జాయ్" ఆలాపన సమయంలో మొత్తం పార్లమెంట్ నిశబ్దంగా నిలబడింది.

## దక్షిణాఫ్రికాలో విద్యుత్ 'విపత్తు సంక్షోభం'

జోహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలో విద్యుత్ సంక్షోభం తలెత్తింది.ఈ విషయాన్ని కేప్‌టౌన్‌లో అధ్యక్షుడు సిరిల్ రామఫోసా జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ప్రకటించారు. కోవిడ్ ప్రేరిత సంక్షోభం నుంచి బయటపడిన 10 నెలల తర్వాత విద్యుత్ సంక్షోభం ఎదురైంది. ఈ వ్యవహారాన్ని మరింత సమర్థవంతంగా, అత్యవసరంగా పరిష్కరించడానికి విద్యుత్ శాఖ మంత్రిని నియమిస్తామని కూడా రామఫోసా ప్రకటించారు.

## 'భారత్-రష్యా సంబంధాలను పరిశీలించాల్సిన అవసరముంది'

వాషింగ్టన్: ఇండో-పసిఫిక్, ప్రత్యేకించి క్వాడ్‌పై అమెరికా దృష్టి సారిస్తున్నందున రష్యాతో భారతదేశ సంబంధాలను, దాని "ప్రజాస్వామ్య విలువలు, సంస్థల అథోముఖ ధోరణి"ని బైడెన్ పరిపాలన పరిష్కరించాల్సిన అవసరం ఉందని డెమొక్రటిక్ నివేదిక పేర్కొంది. బలమైన, ప్రజాస్వామ్య భారతదేశానికి మద్దతు ఇవ్వాలని సెనేట్ విదేశీ వ్యవహారాల కమిటీ నివేదిక పిలుపునిచ్చింది. సెనేట్ ఫారిన్ అఫైర్స్ చైర్మన్ సెనేటర్ రాబర్ట్ మెనెండెజ్ గురువారం మాట్లాడుతూ ఇండో-పసిఫిక్‌ను అమెరికా దౌత్య, ఆర్థిక, పౌర సమాజ అంశాలతో సమకాలీకరించే మంచి వనరులతో కూడిన, ప్రభుత్వ విధానంతో సంప్రదించాలని అన్నారు.

## సిరియా చేరుకున్న ఐరాస తొలి సాయం

డమాస్కస్: గత సోమవారం నాటి భూకంపంతో అతలాకుతలమైన సిరియాకు ఐక్యరాజ్య సమితి పంపించిన వస్తుసాయం గురువారం సిరియాకు చేరుకుంది. గడ్డకట్టించే చలి వాతావరణం ఒకవైపు, భూకంప బాధిత ప్రాంతాలకు చేరుకునేందుకు వీలులేకుండా ధ్వసంమైన రహదారులు మరోవైపు, విద్యుత్ కొరత ఇంకొకవైపు... ఇలా సహాయక చర్యలకు అన్నివైపుల నుంచి ఆటంకాలే ఎదురవుతున్నాయి. మిలియన్ల మంది నిరాశ్రయులు ఆకలి చూపులు హృదయవిదారకస్థితిలో కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాయువ్య సిరియాకు తన ప్రథమ చికిత్స కాన్వాయ్‌ను పంపినట్లు ఐక్యరాజ్యసమితి గురువారం తెలిపింది. సహాయక పనుల్లో నిమగ్నమైన లక్షమందికి అడుగడుగునా ఎన్నో ఆటంకాలు ఎదురవుతున్నాయి.

చైతన్యరథం

https://www.telugudesam.org/

పురుగుల మందులు చల్లిన తర్వాత ఆరోగ్యంలో ఏదైనా తేడా అనిపిస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లడం మంచిది. ఖాళీ డబ్బాలను భూమిలో పాతిపెట్టాలి. పురుగుల మందులు చల్లిన తర్వాత స్నానం చేయాలి. దుస్తులను ఉతికించాలి.



# పూలతోట.. లాభాల బాట

పూల తోటల సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు. సీజన్‌లో మంచి గిరాకీ ఉండడంతో దానిపై ఎక్కువగా మక్కువ చూపిస్తున్నారు. ఉన్న కొద్దిపాటి పొలంలో తక్కువ నీటితో అధిక లాభాలు ఆర్జించవచ్చనే ఉద్దేశంతో రైతులు పూల సాగుపై దృష్టి సారించారు. చేమంతి, బంతి, మల్లెపూలు తదితర రకాలను సాగు చేస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం పొందవచ్చనే ఉద్దేశంతో ప్రతి ఏడాది చేమంతి పూలతోటను సాగు చేసి సీజన్‌లో విక్రయిస్తున్నారు. పూలతోటల సాగుతో చేతినిండా పని ఉండడంతో పాటు లాభాలు ఆర్జిస్తున్నారు. నిత్యం పూలను కోసి సమీపంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోని మార్కెట్‌లకు తరలించి మంచి ధరలను పొందుతున్నారు. కిలో పూలు రూ.200 నుంచి రూ.300 వరకు ధర పలుకుతున్నది. అలాగే పెండ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు చుట్టుపక్కలా ఉండే గ్రామాల ప్రజలు ఇక్కడి నుంచే కొనుగోలు చేస్తున్నారు. ఇతరులపై ఆధారపడకుండా లాభాలు వచ్చే పంటలను సాగు చేసేందుకు రైతులు మక్కువ చూపిస్తున్నారు.





ముందుజాగ్రత్త

## పురుగుల మందు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రతలు

మందు చల్లుతున్న ప్రదేశముల వద్ద మందు చల్లుతున్న ప్రదేశముల వద్ద ఆహార పదార్థాలను ఉంచవద్దు తినే ముందు, తాగే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. ప్రమాదవశాత్తూ విష ప్రభావం కలిగితే, ప్రాథమిక చికిత్స చేసి డాక్టరుకు కు కీటకనాశని మందు డబ్బా వివరాల కరపత్రాన్ని చూపండి. ఆహార పదార్థాలతో పాటు కీటనాశక మందులను రవాణా చేయరాదు. పురుగుల మందు నిల్వచేసే గదిని తాళం వేసి భద్రపరచండి. పిల్లలకు అందకుండా ఉండే చోట నిల్వచేయాలి. అసలైన ప్యాకింగులతోనే కీటకనాశని మందులను కొనండి. ఉపయోగించే ముందు లేబులును, వివరాల పత్రాన్ని పూర్తిగా చదవండి. రక్షణ కల్పించే వస్త్రాలను ధరించండి. సిఫారసు చేసిన పరిమాణాన్ని సరిగా కొలిచి తీసుకొనండి. నీటితో కలిపేటప్పుడు చిందకుండా ఉండటానికి గరాటును ఉపయోగించండి.

కోళ్ల పెంపకం

## బే ఆకు సాగులో అధిక దిగుబడులు పొందాలంటే..

బే ఆకు సాగులో మంచి దిగుబడులు పొందాలంటే సేంద్రియాలతో నిండిన పొడి నేల అనుకూలంగా ఉంటాయి. నారు వేయడానికి ముందు పొలంలోని మట్టిని బాగా ఆరబెట్టాలి. కలుపు తొలగించి సేంద్రీయ ఎరువును కలిపి దున్నుకోవాలి. మొక్కల మధ్య 04 - 6 మీటర్ల దూరం నాటుకోవాలి. జాతీయ ఔషధ మొక్కల బోర్డు నుంచి దేశంలోని రైతులకు 30 శాతం వరకు బే ఆకులకు ఆర్థిక రాయితీ ఇస్తారు. తక్కువ భూమి ఉన్న రైతులకు ఈ పంట అనువైనది. ఎందుకంటే ఎకరా పొలంలో 50 మొక్కలు నాటుకుంటే బే ఆకులు ప్రతీ సంవత్సరం రూ.1.50-2.50 లక్షల వరకు ఆదాయం పొందొచ్చు.




పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| | | బంగాళాదుంప | 55 |
| ఉల్లిపాయలు | 25 | క్యాబేజీ | 72 |
| టమోటా | 12 | అల్లం | 77 |
| పచ్చిమిరపకాయలు | 40 | వంకాయలు | 20 |
| బీట్‌రూట్ | 70 | క్యాబేజీ | 25 |
| క్యారెట్ | 117 | వెల్లుల్లి | 70 |

## ఔషధ మొక్కల సాగుపై మక్కువ చూపుతున్న రైతులు

ఔషధ మొక్కలతో తయారైన ఉత్పత్తులకు మార్కెట్‌లో ఎక్కువగా డిమాండ్ ఉంది. తక్కువ ఖర్చుతో పండించి అధిక లాభాన్ని పొందవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. దీంతో రైతులు ఔషధ మొక్కల సాగు వైపు అడుగులు వేస్తున్నారు. తులసి, కలబంద వంటి ఔషధ గుణాలున్న మొక్కలను సాగుచేసి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. స్టీవియా, శతావరి, సర్పగంధ, తులసి, ఆర్టెమిసియా అన్నూ, లిక్కోరైస్, అలోవెరా, శాతవరి, ఇసబ్గోల్ మొక్కలు తక్కువ స్థలంలోనూ పెంచుకోవచ్చు. ఈ వ్యవసాయం కోసం రైతులు పొలాలను దున్ని అధిక ఖర్చు పెట్టాల్సిన అవసరం కూడా లేదు. ఔషధ మొక్కలను పండించాలనుకునే వారికి కొన్ని కంపెనీలు చేయూతను ఇస్తాయి. వాటితో ఒప్పందం కుదుర్చుకున్నట్లయితే ఆ కంపెనీలే పంటకు కావాల్సిన అన్ని ఉత్పత్తులను సమకూరుస్తాయి. మొదట్లో రైతులు రూ.వేలల్లో మాత్రమే పెట్టుబడి పెట్టుకుంటే సరిపోతుంది. పంట అమ్మకానికి వచ్చాక రూ.లక్షల్లో సంపాదించుకోవచ్చు.



# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"పరిశ్రమలోకి ప్రవేశించి.. నటుడిగా ఈ స్థాయికి వచ్చే క్రమంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. కొన్ని సందర్భాల్లో మానసిక క్షోభకు గురయ్యాను. నా బాధను ఎవరితోనూ పంచుకోలేదు."

– చిరంజీవి





**18** మహేష్‌బాబు, నమ్రతల వివాహం జరిగి 18 అవ్వడంతో వారిద్దరూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## రంగు కోసం ఎలాంటి సర్జరీ చేయించుకోలేదు

గతకొన్ని రోజులుగా బాలీవుడ్ నటి కాజోల్‌ను నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. తన పాత ఫొటోలను లేటెస్ట్ ఫొటోలతో పోలుస్తూ స్కిన్ వైటెనింగ్ సర్జరీ చేయించుకున్నావంటూ కామెంట్లు చేస్తున్నారు. "మీరెలా తెల్లగా అయ్యారు అని నన్ను అడిగే వాళ్లకు నా సమాధానం ఇది" అంటూ ముఖమంతా ముసుగు వేసుకున్న ఫొటో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన కాజోల్ "నేను ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాను. నా జీవితంలో 10 సంవత్సరాలు ఎక్కువ శాతం ఎండలోనే షూటింగ్స్ చేయాల్సి వచ్చింది. దాని కారణంగా నల్లగా కనిపించాను. ఇప్పుడు నేను సాధ్యమైనంత వరకు ఎండకు దూరంగా ఉంటున్నాను. అందుకే రంగు మారాను. అంతే కానీ ఎలాంటి సర్జరీల వల్ల కాదు" అని సమాధానం చెప్పింది. ఇక సినిమాల విషయానికొస్తే చివరిగా 'సలాం వెంకీ' సినిమాలో కనిపించింది కాజోల్.



## అభిమాని కోరిక తీర్చిన రామ్‌చరణ్.. నెట్టింట ప్రశంసలు

రామ్‌చరణ్ మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నాడు. క్యాన్సర్‌తో పోరాడుతున్న ఓ చిన్నారి చివరి కోరిక తీర్చాడు. తొమ్మిదేళ్ల మణికుశాల్ గతకొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాదులోని స్పర్శ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జీవితంలో ఒక్కసారైనా రామ్ చరణ్‌ను కలవాలని ఆ చిన్నారి తన కోరికను తల్లిదండ్రులకు తెలిపాడు. ఈ విషయాన్ని మేక్ ఏ విష్ ఫౌండేషన్ వారు రామ్‌చరణ్‌కు తెలియజేయడతో చరణ్ ఆసుపత్రికి వెళ్లి మణి కుశాల్‌తో కాసేపు గడిపాడు. అంతేకాక చిన్నారికి ఓ బహుమతిని ఇచ్చాడు. మణి త్వరగా కోలుకుంటాడని, వారికి అండగా నిలుస్తానని మాట ఇచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.




## ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ జూన్‌లో..

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ తేదీలు ఖరారయ్యాయి. ఈ ఏడాది జూన్ 7 నుంచి 11 వరకు ఓవల్ వేదికగా డబ్ల్యూటీసీ ఫైనల్ నిర్వహించనున్నట్లు ఐసీసీ బుధవారం తెలిపింది. వంద టెస్టులకు ఆతిథ్యమిచ్చిన చారిత్రక ఓవల్ మైదానంలో మెగా మ్యాచ్ జరుగనుండగా.. జూన్ 12ను 'రిజర్వ్ డే'గా ప్రకటించారు. 2021లో తొలిసారి జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియాపై న్యూజిలాండ్ విజయం సాధించిన విషయం తెలిసిందే.

### నేటి మ్యాచ్‌లు

వెస్టిండీస్ ఉమెన్ x ఇంగ్లాండ్ ఉమెన్
(సా.6.30 నుంచి)

# రోహిత్ శర్మ 9వ టెస్టు సెంచరీ.. కెప్టెన్‌గా మరో అరుదైన రికార్డు

రోహిత్ శర్మ టెస్టుల్లో 9వ సెంచరీ నమోదు చేశాడు. ఆస్ట్రేలియాతో నాగపూర్‌లో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ సెంచరీ చేశాడు. రెండోవ రోజు రెండో సెషన్‌లో అతను సెంచరీ పూర్తి చేశాడు. నిజానికి మరో వైపు బ్యాటర్లు వెనుదిరుగుతున్నా.. రోహిత్ మాత్రం ఒంటరిగా స్ట్రోక్ ప్లే కొనసాగించాడు. రోహిత్ సెంచరీలో 14 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. కెప్టెన్ రోహిత్ ఈ సెంచరీతో ఓ అరుదైన రికార్డును నెలకొల్పాడు. అన్ని ఫార్మాట్లలో సెంచరీలు నమోదు చేసిన తొలి భారత కెప్టెన్‌గా నిలిచాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో కెప్టెన్‌గా సెంచరీలు చేసిన ఘనతను అతను దక్కించుకున్నాడు. స్పిన్‌కు అనుకూలిస్తున్న నాగపూర్ పిచ్‌పై ఆస్ట్రేలియా స్పిన్నర్ మర్ఫీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతానికి అతను ఈ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. మరో స్పిన్నర్ లియాన్‌కు కీలకమైన సూర్యకుమార్ యాదవ్ వికెట్ దొరికింది. ఇండియా 67 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 189 రన్స్ చేసింది. రోహిత్ 103, జడేజా 12 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.




చైతన్యరథం



# జగనాసుర రక్తచరిత్ర

హత్యను డ్రైవర్ ప్రసాద్‌పై నెట్టే కుట్ర చేసిన నరహంతకులు

వివేకానందరెడ్డి రాసినట్లు చూపుతున్న లేఖ



ఢిల్లీ సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ రిపోర్టు: లేఖలోని చేతిరాతను విశ్లేషిస్తే..రాసినప్పుడు పెన్ను, మెదడు మధ్య సమన్వయం లేదని రిపోర్టులో తేలింది. రాసిన వ్యక్తి సొంతంగా రాసినట్లు అనిపించడం లేదు. తీవ్రమైన ఒత్తిడి, బలప్రయోగం మధ్య రాసినట్లు ఉంది. చేతులు వణుకుతుండగా రాసినట్లు కనిపిస్తోంది. అక్షరాలు క్రమపద్ధతిలో లేవు. కాగితంపై పెన్ను ఒత్తిడి ఒక్కోచోట ఒక్కోలా ఉంది. పదాలు, వరుసల మధ్య పొంతన లేదు. అక్షరాల పరిమాణం అంతా ఒకేలా లేదు. అక్షరాలు కొన్నిచోట్ల చిన్నవిగా, మరికొన్నిచోట్ల పెద్దవిగా ఉన్నాయి. ఆయన తన సంతకంలో తొలుత ఇంటిపేరు చేర్చి వైఎస్ వివేకానందరెడ్డి అని పెడతారు. కానీ లేఖలో వైఎస్ అని లేదు. వివేకానందరెడ్డి అని మాత్రమే ఉంది. స్పృహలో లేని పరిస్థితుల్లో లేఖ రాసినట్లు అనిపిస్తోంది.

**(మొదటిపేజీ తరువాయి)**

అఫిడవిట్ ప్రకారం అవినాష్‌రెడ్డి ఆస్తి రూ.18 కోట్లే మరి రూ.40 కోట్ల సుపారీ ఇచ్చే స్తోమత ఎవరికుంది? వివేకా హత్యానంతరం వేకువజామున 3 గంటలకు భారతిరెడ్డి పీఏ నవీన్‌కు అవినాష్‌రెడ్డి ఎందుకు ఫోన్ చేశారు? నవీన్ ఫోన్ నుండి భారతిరెడ్డి ఆ సమయంలో అవినాష్‌రెడ్డితో ఏం మాట్లాడారు? కాల్ డేటా ఎందుకు బహిర్గతం చేయడం లేదు?

ఓయస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డి ఫోన్ ద్వారా ఎవరితో ఫోన్‌లో మాట్లాడారు? ఉన్నతస్థాయిలో ప్రమేయం లేకుండా సీబీఐ అధికారిపై రాష్ట్ర పోలీసులు కేసు పెట్టగలరా?హత్యాప్రదేశంలో రక్తపు మడుగులు కడిగివేయడం, పార్థివదేహానికి హాస్పిటల్ సిబ్బంది చేత కుట్లు వేయించడం, శవాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో పెట్టించి ఖననానికి ఏర్పాట్లు చేయించడం అంటే హత్యను కప్పిపెట్టే కుట్ర కాదా? ఇది చట్టప్రకారం హత్యానేరంతో సమానం కాదా?సీబీఐ విచారణ కావాలని హైకోర్టులో పిటిషన్ వేసిన జగన్‌రెడ్డి, అధికారానికి వచ్చిన తరువాత దాన్ని ఎందుకు ఉపసంహరించుకున్నారు?కడప ఎంపీ సీటు కోసమే డి.శంకర్‌రెడ్డి ద్వారా అవినాష్‌రెడ్డి, వివేకానందరెడ్డిని చంపించారని అనుమానం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టుకు సీబీఐ సమర్పించిన కౌంటర్ అఫిడవిట్ 270 పేజీ, పేరా 116లో పేర్కొన్నది వాస్తవం కాదా?

అడిషనల్ డీజీ స్థాయిలో నడుస్తున్న సిట్‌ను నిర్వీర్యం చేసి, కేవలం ఎస్పీ స్థాయి అధికారితో సిట్ స్థాయి ఎందుకు తగ్గించారు?2022 అక్టోబర్ 21 వ తేదీన షర్మిల చేసిన ప్రకటన ప్రకారం "కడప ఎంపీ టిక్కెట్ కోసమే మా చిన్నాన్న వైయస్ వివేకానందరెడ్డి హత్య జరిగింది. కడప ఎంపీగా నాకు టిక్కెట్టు ఇవ్వకపోతే షర్మిలకు గానీ, విజయలక్ష్మికి మాత్రమే ఇవ్వాలని జగన్‌ను వివేకా కోరారు. ఇది వాస్తవం. ఈ హత్య మా కుటుంబంలో జరిగిన ఘోరం" అనటంలో అర్ధమేమిటి?


వివేకా హత్య కేసులో ఎ1గా వున్న ఎర్ర గంగిరెడ్డిపై రాష్ట్ర పోలీసులు ఎందుకు చార్జిషీట్ వేయలేదు? డి.శివశంకరరెడ్డి, ఎర్ర గంగిరెడ్డిలకు ఉన్నత న్యాయస్థానాలలో అతి ఖరీదైన న్యాయవాదులకు ఎవరు కోట్లలో ఫీజులు చెల్లిస్తున్నారు? సిట్ అధికారిమహంతిని సుదీర్ఘ సెలవుపై ఎందుకు పంపారు? సీబీఐ విచారణ చేయాలనికోరుతూ 2020 జనవరి లో హైకోర్టులో డాక్టరు సునీత పిటిషన్ వేశారు. అది జరిగిన రెండు వారాల్లోనే 2020, ఫిబ్రవరి 6 వతేదీన సీబీఐ విచారణ కోరుతూ వేసిన పిటిషన్‌ను హైకోర్టు నుండిజగన్‌రెడ్డి ఎందుకు ఉపసంహరించుకున్నారు?

ఎ4 శివశంకర్‌రెడ్డిని సీబీఐ కడప జైల్లో రిమాండ్‌లో పెడితే, కోర్టు అనుమతి లేకుండా అతనిని కడపలోని రిమ్స్ ఆసుపత్రికి ఎలా తరలించారు? ఇది జైలు మాన్యువల్‌కు వ్యతిరేకం కాదా? శివశంకర్‌రెడ్డిని కోర్టు అనుమతి లేకుండా రిమ్స్‌కు తరలించినందుకు కోర్టు 2021 నవంబరు 25వ తేదీన ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది వాస్తవం కాదా? కడప జైలు సూపరింటెండెంట్‌కు కోర్టు నోటీసులు ఇచ్చింది వాస్తవం కాదా? వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా వున్న శివశంకర్‌రెడ్డిపై జగన్‌రెడ్డి నేటికీ ఎందుకు పార్టీ నుండి తొలగించలేదు? చిన్నాన్నను హత్య చేసిన వాడిని ఎందుకు పార్టీలో కొనసాగిస్తున్నాడు? అతన్ని తొలగిస్తే ప్యాలెస్ కుట్రలు రట్టు అవుతాయని భయమా? శివశంకర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టింది. పులివెందుల కోర్టులో శివశంకర్‌రెడ్డితో అవినాష్‌రెడ్డి మంతనాలు జరిపారు. కోర్టు ప్రాంగణంలోనే శంకర్‌రెడ్డిని అరెస్టు చేసినందుకు సీబీఐపై అవినాష్‌రెడ్డి దురుసుగా ఎందుకు ప్రవర్తించాడు?

"వివేకానందరెడ్డిని చంపెయ్.. నువ్వొక్కడివే కాదు, నీతోపాటు మేము కూడా వస్తాం.. దీని వెనుక అవినాష్‌రెడ్డి, మనోహరరెడ్డి, భాస్కరరెడ్డి, డి.శివశంకరరెడ్డి వంటి పెద్దవాళ్లు ఉన్నారు. ఈ హత్య చేస్తే శివశంకర్‌రెడ్డి రూ.40 కోట్లు ఇస్తారు. అందులో రూ.5 కోట్లు నీకిస్తా" అని ఎర్ర గంగిరెడ్డి తనతో చెప్పినట్టు అప్రూవర్‌గా మారిన దస్తగిరి వెల్లడించారు. వైసీపీ నేతలు నన్ను లక్ష్యంగా చేసుకుని కేసులు పెడుతున్నారు. నాకు ప్రాణహాని ఉంది. నా ప్రాణాలకు ఏమైనా జరిగితే సీయం జగన్‌రెడ్డి బాధ్యత వహించాలి" అని దస్తగిరి 2022 అక్టోబరు 10వ తేదీన ప్రకటన చేశారు"భారతి సోదరుడు ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి నాన్న చనిపోయిన సమయంలో ఆయన భార్యతో ఫోన్‌లో మాట్లాడారు. అతడి భార్య సాక్షి మీడియా అడ్మిన్, ఇతర టీవీల్లో అనుమానాస్పద మృతి అని వస్తున్నా సాక్షిలో గుండెపోటు కథను ఉదయం 10.30 వరకు నడిపించారు" అని డాక్టర్ సునీత చెప్పటం వాస్తవం కాదా?వివేకాది హత్య అని తేటతెల్లమైన తరువాత నారాసుర రక్తచరిత్ర అని సాక్షి పత్రికలో తాటికాయంత అక్షరాలతో ప్రముఖంగా ప్రచురించారు. నేరాలు, భారీగా కుంభకోణాలు చేసి వాటిని ఎందుటి వారికి అంటగట్టడం జగన్‌రెడ్డి అలవాటుగా వున్నది. కోడి కత్తి దాడిలాగే, ఎన్నికల్లో గెలవడానికి మా మామ హత్యకూ జగనే పథక రచన చేసి వుంటారని వివేకా అల్లుడు రాజశేఖరరెడ్డి వాంగ్మూలం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో వివేకా హత్య కేసులో నిష్పక్షపాతంగా విచారణ జరిగే అవకాశం లేదని

సీబీఐ కౌంటర్ ఛార్జిషీట్

కడప ఎంపీ సీటు కోసమే డి.శంకర్‌రెడ్డి ద్వారా అవినాష్‌రెడ్డి, వివేకానందరెడ్డిని చంపించారని అనుమానం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టుకు సీబీఐ సమర్పించిన కౌంటర్ అఫిడవిట్ 269 & 270 పేజీ, పేరా 116లో పేర్కొన్నది వాస్తవం కాదా?



269

implicating M.V.Krishna Reddy and Yeddula Prakash who are innocent due to which the Hon'ble High Court entrusted the matter to the CBI for investigation and therefore the contention of the petitioner that A.4 did not depose anything to the Special Investigating Team is of no consequence and this point is answered against petitioner.

116. POINT -H: Whether further investigation is necessary ?

In this regard in the preliminary charge sheet at Para 16.29 it is mentioned as follows:

Para -16.29: Investigation has revealed that as the deceased was favouring ticket for himself or Mrs. Y.S. Sharmila (sister of Sh. Y.S. Jagan Mohan Reddy) or Mrs. Y.S. Vijayamma (mother of Y.S. Jagan Mohan Reddy) instead of

270

incumbent MP, Y.S. Avinash Reddy. Hence it is suspected that MP Avinash Reddy has got him killed through his henchman D.Shankar Reddy. Investigation on this aspect is still underway. Role of D. Shankar Reddy along with Yerra Gangi Reddy and others has come in getting the scene of crime destroyed. D. Shankar Reddy also spread the fake news of heart attack of the deceased. He had forced the CI Sankaraiah to keep quiet and asked him to support the theory of heart attack.

117. In the supplementary charge sheet filed against A.5 at Para 16.22 it is mentioned as follows:

Para 16.22 : It is also submitted that the further investigation will be continue to find out the role of other accused persons in the destruction of

ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చాం. న్యాయం చేయడమే కాదు, న్యాయం చేసినట్లు కన్పించాలి. అది బాధితులకే కాదు, సమాజానికి కూడా కనిపించాలి. విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయడానికి ఇంతకుమించిన కారణాలు ఏమి కావాలి? అని 2022, అక్టోబరు 19వ తేదీన సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఏపీ నుండి తెలంగాణాకు బదిలీ చేసింది. వివేకా హత్యలో కీలక సాక్షులు కె.శ్రీనివాసరెడ్డి (02.09.2019)న, గంగాధర్‌రెడ్డి (09.06.2022)న అనుమానాస్పద స్థితిలో మరణించారు. భారతిరెడ్డి తండ్రి డాక్టరు ఈసీ గంగిరెడ్డి కూడా చనిపోయారు. గతంలో పరిటాల రవి హత్యలో కూడా సాక్షుల వరుస మరణాల మిస్టరీ జరిగింది.

వివేకా హత్యలో నిందితుడ్కెన పరమేశ్వరరెడ్డికి కె.శ్రీనివాసరెడ్డి తోడల్లుడు. అతను ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు చిత్రీకరించారు. దీన్ని హైకోర్టు తప్పుపట్టి 11.03.2022న కేసును సీబీఐకి ఇచ్చిన ఆర్డర్ 42వ పేరాలో శ్రీనివాసరెడ్డిని అనుమానాస్పద మృతిగా పేర్కొన్నది.

ఈ విధంగా తాజాగా చోటుచేసుకుంటున్న సంఘటనలు, పరిణామాలు అన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే అనుమానాలు రేకెత్తించేవిధంగా వున్నాయి. హంతకులు ఏ స్థాయిలో వున్నా వారికి శిక్ష పడకపోతే రాష్ట్రంలో ఏ పౌరుని ప్రాణాలకు రక్షణ వుండదు. కనుక సీబీఐ రాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా హత్యలో సూత్రధారులైన బడా నేతల్ని న్యాయస్థానం ముందు నిలబెట్టాలి. ఎన్నెన్నో ఆధారాలున్నా అరెస్ట్లుల్లో ఎందుకు జాప్యం చేస్తున్నారు? రాష్ట్ర ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ ఉండాలంటే నరహంతకులు, సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో వున్నా వారికి శిక్ష పడాలి. రాష్ట్రంలో శాంతి భద్రతలు నిలబడాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు, నిమ్మల రామానాయుడు, పంచుమర్తి అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# దళితులకు భూ పంపిణీ చేపడతాం

**- నారా లోకేష్ హామీ**



టిడిపి అధికారంలోకి రానే దళితులకు చెందాల్సిన భూములను వారికే పంపిణీ చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. దళితులను భూములను లాక్కున్నవారు ఎంతటివారైనా వారినుంచి తిరిగి తీసుకొని పంపిణీ చేస్తామని చెప్పారు. డికెటి పట్టాల విషయంలో కర్ణాటకను ఆదర్శంగా తీసుకోవాలని తన వ్యక్తిగత అభిప్రాయమని, పెద్దలందరితో చర్చించి మేలైన నిర్ణయం తీసుకోగలమని తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం కాపు కండ్రిక గ్రామంలో దళితులతో లోలోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ దళితులకు దామాషా పద్ధతిన వివిధ పథకాలలో నిధులు కేటాయిస్తామని చెప్పారు. ఎస్సీలకు సబ్ ప్లాన్ అమలుచేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. దళితుల ఓట్లతో గెలిచి, వారికే వెన్నుపోటు పొడిచిన జగన్ దళితద్రోహి అని ఆయన విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా పేదరికంలో వున్న దళితులను బయటకు తెచ్చేందుకు సబ్ ప్లాన్ నిధులను వినియోగించాలన్నారు. టిడిపి హయాంలో ఏనాడూ దళితుల నిధులను దారిమళ్ళించలేదని చెప్పారు. దేశంలో ఎక్కడా ఎస్సీలపై అట్రాసిటీ కేసులు పెట్టలేదని, ఏపీ లోనే ఆ విధంగా నమోదు చేశారన్నారు. విశాఖలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిగా ముద్రవేసి చంపేశారని, కల్తీ మద్యంపై మాట్లాడినందుకు పుంగనూరులో ఓం ప్రకాష్ అనే యువకుడిని అదేవిధంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పుగోదావరిలో వైసీపీ ఎమ్మెల్సీ తన డ్రైవర్ ను కొట్టి చంపి శవాన్ని ఇంటిదగ్గర వదలి ఆక్సిడెంట్ అని నమ్మించే ప్రయత్నం చేశారన్నారు. చీరాల లోనూ మాస్కు పెట్టుకోలేదని కొట్టి చంపారని, అయితే అట్రాసిటీ కేసు ఎందుకు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. అట్రాసిటీ కేసు ఎత్తివేయాలని దేశంలో చర్చ జరిగిందని, చంద్రబాబు దానిని కొనసాగించాలని పట్టుబట్టారని గుర్తుచేశారు. చంద్రబాబు సిఎం గా వున్నప్పుడు ఏనాడూ దళితులపై దాడులు, ఆత్మహత్యలు జరగలేదన్నారు.

**అంబేద్కర్ పేరు పునరుద్ధరిస్తాం**

టిడిపి అధికారంలోకి రాగానే అంబేద్కర్ పేరుతో విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా దళితుల చేతిలో భూమి తగ్గిందని చెప్పారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అడ్డగోలుగా దళితుల భూముల్ని కొట్టేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీలపై బనాయించిన దొంగ కేసులను టిడిపి అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోనే కొట్టేయటంతో పాటు, వాటిని పెట్టిన అధికారులపై జుడీషియల్ విచారణ జరిపిస్తామని వెల్లడించారు. చంద్రబాబు 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ హామీ అమలు పరిస్తే, జగన్ 300 యూనిట్ లు హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ లు లేని ప్రాంతాలలో ప్రయివేటు స్కూళ్ళలో చేరిన వారికి ఫీజు రీ ఇంబర్స్ చేస్తామని చెప్పారు. స్వయం ఉపాధికి బాటలు వేయటంతో పాటు ఒకే ఒక పేజీలో యువత మేనిఫెస్టో రూపొందిస్తామని తెలిపారు.

**బెల్లం రైతులను ఆదుకుంటాం**

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బెల్లం రైతులను ఆదుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. గంగాధర నియోజకవర్గం ఎగువ కమ్మ కండ్రిక గ్రామంలో బెల్లం రైతులతో లోకేష్ సంభాషణ జరిపి వారి సమస్యలు తెలుసుకున్నారు. తమను వైసీపీ ప్రభుత్వం పలు వేధింపులకు గురిచేస్తోందని వారు లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. తాము ఆందోళన చేసినప్పుడు ఆదుకుంటామని హామీ ఇచ్చిన మంత్రులు ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళేందుకు తాము సిద్ధం అవుతున్నట్టు లోకేష్ తో చెప్పినపుడు మరో ఏడాది ఓపిక పట్టాల్సిందిగా వారిని సముదాయించారు.

## ఎస్సీలతో లోకేష్ ముఖాముఖిలో వ్యక్తమైన అభిప్రాయాలు

**అనురాధ, పుల్లూరు :** 2018 నుండి గ్రూప్ 2 ప్రిపేర్ అవుతున్నా. ఒక్క నోటిఫికేషన్ కూడా లేదు. జాబ్ కేలండర్ అన్నారు. ఒక్కసారి కూడా జాబ్ కేలండర్ కూడా లేదు. నారాయణస్వామిని అడిగితే అందరికీ ఇచ్చాం, నీకెందుకు ఇవ్వలేదు, నువ్వు టీడీపీ అన్నాడు.

**చిరంజీవి :** చంద్రబాబు గతంలో దళితులకు ఉచిత విద్య అందించారు. కానీ ఈ ప్రభుత్వం విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తోంది. సర్వీసు కూడా తీసుకోలేని దళితులు ఉన్నారు. నిబంధనలు లేకుండా దళితులకు మళ్లీ ఉచిత విద్య అందిస్తారా.?

**ఏకాంబరం :** నాపై రెడ్లు దాడి చేశారు. నేను కేసు పెడితే రెడ్లను లేకుండా చేశారు. మా ఇంటికి వచ్చి మళ్లీ బెదిరించారు. పోలీసుల మాత్రం కేసులు నమోదు చేయడం లేదు. కర్నాటక మద్యం అమ్ముతున్నానని అక్రమ కేసు పెట్టారు.

**కె.వెంకటేష్ :** ఎస్సీ కార్పొరేషన్లు గతంలో ఇచ్చారు. ఈ ప్రభుత్వం నిలిపేసింది. మీరొచ్చాక మళ్లీ ప్రవేశపెడతారా.?

**పట్టాభి :** టీడీపీ ప్రభుత్వంలో నిర్మించి 1000 వెళ్లు 75 శాతం పూర్తయ్యాయి. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని మా గ్రామానికి వచ్చినప్పుడు నారాయణస్వామిని అడిగితే పెన్నూ, పేపరు ఇచ్చారు కానీ రాసే అధికారం లేదని చెప్పారు.

**కొత్తపల్లి శంకర్, ఎస్ఆర్ పురం :** వైసీపీ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేస్తోంది. మీరు అధికారంలోకి వచ్చాక దళితులకు ఏం న్యాయం చేస్తారు?



## కాపు రిజర్వేషన్‌లపై టిడిపికే చిత్తశుద్ధి

**- నారా లోకేష్ వెల్లడి**

కాపు రిజర్వేషన్‌ల అమలు పట్ల టిడిపి చిత్తశుద్ధితో వున్నదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగలమ్ పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఎస్ ఆర్ పురం కాపుకండ్రికలో కాపు సామాజిక వర్గీయులతో లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కాపు సామాజిక వర్గీయులు పలు సమస్యలపై లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. కాపు విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని ప్రారంభించాలని, కాపు కార్పొరేషన్‌కు పదివేల కోట్ల నిధులు మంజూరు చేయాలని, విదేశీ విద్యాకోసం పదిలక్షల ఆర్థిక సహాయం అందించాలని, పేద కాపు మహిళలకు 45 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు.

వారి విజ్ఞప్తి పట్ల లోకేష్ సానుకూలంగా స్పందించారు. అవకాశం వున్నప్పటికి కాపులకు రిజర్వేషన్ కల్పించటంలో వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేసిందని లోకేష్ చెప్పారు. కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి వాటి స్వావలంబనకు కృషి చేయనున్నట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన విదేశీ విద్యా పథకాన్ని పునరుద్ధరించనున్నట్టు హామీ ఇచ్చారు.



### పేరుకే డిప్యూటీ సిఎం, వారివద్ద చేతులు కట్టుకోవడమే!

డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న జిడి నెల్లూరు నియోజవకర్గంలో నడుస్తుంటే గుంతల్లో రోడ్లను ఎతుక్కునే పరిస్థితి. దళితుల సమస్యలపై ఏనాడైనా సీఎంను నారాయణ స్వామి అడిగారా? జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కుర్చీల్లో కూర్చుంటే వారి వెనక నారాయణ స్వామి చేతులు కట్టుకుని కూర్చుంటారు. జగన్ రెడ్డి ప్రభుత్వం నారాయణ స్వామిని బానిసలా ట్రీట్ చేస్తున్నారు.చంద్రబాబు పక్కన డిప్యూటీ సీఎంలు, మంత్రులు కూర్చునేవారు. దేశంలో ఎక్కడా ఎస్సీలపై అట్రాసిటీ కేసులు పెట్టలేదు. కానీ మన రాష్ట్రంలో పెడుతున్నారు.

# పాదయాత్రకు పెరుగుతున్న ప్రజమద్దతు

## పద్మాపురంలో మరోమారు పోలీసుల అడ్డంకులు





జగన్మోహన్ రెడ్డి అవినీతి, అరాచకపాలనపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల ఆశీస్సులు, అండదండలతో విజయవంతంగా ముందుకు సాగిపోతోంది. యువనేత 15వరోజు పాదయాత్ర జిడి నెల్లూరు నియోజకవర్గం రేణుకాపురం క్యాంప్ సైట్ నుంచి శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రారంభానికి ముందుకు బెంగుళూరు వలసవెళ్లిన జిడి నెల్లూరు వ్యాపారులు యువనేతను కలిశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే అవకాశం కల్పిస్తామని, పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు సింగిల్ విండో విధానంలో అనుమతులు ఇస్తామని చెప్పారు. ఎగువకమ్మ కండ్రికలో యువనేత లోకేష్ ఒకరైతు పొలంలోకి వెళ్లి అరకదున్నతూ ఆ రైతు కష్టాలు తెలుసుకున్నారు. లోకేశ్ పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ రెడ్డి పోలీసులు విశ్వప్రయత్నం చేస్తూనే ఉన్నారు. శుక్రవారం నాడు లోకేశ్ పాదయాత్రలో మైక్ కు అనుమతి ఇవ్వలేదు. పద్మాపురంలో స్టూలుపై నిల్చొని మైక్ లేకుండా యువనేత ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసుల చర్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ఓ పిరికిపంద.. పోలీసులతో నా పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. నన్ను ఎంతగా ఆపాలని చూస్తే అంతకు రెట్టింపు ఉత్సాహంతో దూసుకెళ్తా, ప్రజాదరణ సాగుతున్న యువగళాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టంచేశారు. కాపుకండ్రికలో యువనేతను పలువురు కాపులు కలిసి వినతిపత్రం



సమర్పించారు. కాపులకు రిజర్వేషన్‌ను అమలుచేసేందుకు కృషిచేయాలని కోరారు. పెనుమూరులో వైసిపి దొంగల చేతివాటం కారణంగా కమ్మరాయగుట్టను లోకేష్ పరిశీలించారు.

**యువనేత పాదయాత్రలో వ్యక్తమైన అభిప్రాయాలు**

**రూ.4లక్షలు పెట్టుబడి పెడితే రూ.50 వేలు వచ్చాయి**

**- జె. కన్నయ్య నాయుడు, రాణిపురం**

4 లక్షలు ఖర్చు చేసి నాలుగు ఎకరాల్లో శనగ నాటను. వర్షాల వల్ల దెబ్బతిని రూ.50 వేలు వచ్చాయి. రూ.3.50 లక్షలు నష్టాన్ని చూశా. ఎకరాకు ఎద్దులకు వెయ్యి బాడిగ ఇవ్వాలి. కూలీల రేట్లు కూడా పెరిగాయి. ప్రభుత్వం ఇచ్చే రూ.7,500 రైతు భరోసా ఎందుకూ ఉపయోగం లేదు

**మోటారుకు కొత్త సర్వీసు తీసుకోవాలంటే 1.5 లక్షలు అడిగారు**

**-ఎం. సుధాకర్, ఎగువకమ్మకండ్రిక**

మోటారుకు కరెంట్ సర్వీసు ఏర్పాటు చేయండని అడిగితే లక్షన్నర కట్టమన్నారు. ఉచితంగా ఇస్తామన్నారు. మళ్ళీ డబ్బులు అడుగుతున్నారు. అన్ని డబ్బులు పెట్టి బిగించుకుందామన్నా మళ్ళీ మీటరు పెడతామని చెప్తున్నారు. రైతులు ఉండాలా.. వ్యవసాయాన్ని వదిలి పోవాలా.? పొలానికి కూలీలను తోలుకురావాలంటే ట్రాక్టర్లపై తీసుకురావాలి. డీజిల్ ధరలు పెరిగాయి. డీజిల్ ధరలు పెంచితే వ్యవసాయంలో యాంత్రీకరణ ఎలా పెరుగుతుంది.?













